VIGNAN'S
FOUNDATION FOR SCIENCE, TECHNOLOGY & RESEARCH
(Deemed to be University) - Estd. u/s 3 of UGC Act 1956
ABET | NAAC A+ GRADE | NIRF 72nd RANK
వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా
ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్
Guntur | Hyderabad. | Mobile : 7799 427 427

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 253 | విజయవాడ, బుధవారం 16 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Wednesday 16 April 2025 | Rs

VIGNAN'S
FOUNDATION FOR SCIENCE, TECHNOLOGY & RESEARCH
(Deemed to be University) - Estd. u/s 3 of UGC Act 1956
ABET | NAAC A+ GRADE | NIRF 72nd RANK
వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా
ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్
Guntur | Hyderabad. | Mobile : 7799 427 427

విజ్ఞాన్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ

48 years of Academic Excellence

ఆర్థిక మాంద్యం ముంచుకొస్తున్నా..
ప్రపంచ దేశాల్లో క్లిష్ట పరిస్థితులున్నా..
దేశీయ మార్కెట్ నెమ్మదించినప్పటికీ..

మన యువత గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించాలి.. దిగువ, మధ్యతరగతి కుటుంబాలు పైస్థాయికి ఎదగాలి...

– అదే ధ్యేయం.. అదే లక్ష్యంతో...

నాలుగు సంవత్సరాల క్రితం అడ్మిషన్స్‌కి యూనివర్సిటీలో చేరిన విద్యార్థులలో 80-85% మందికి ఉద్యోగాలు కల్పిస్తామని దృఢంగా చెప్పాము. దీనికి అనుగుణంగా ఇప్పుడు నాలుగో సంవత్సరం విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించారు. ప్రతిభావంతులే కాకుండా సాధారణ స్థాయి విద్యార్థులు కూడా ఉన్నత ఉద్యోగాలు సాధించారని తెలియజేయుటకు ఆనందిస్తున్నాము.

COURSES OFFERED IN GUNTUR

Undergraduate Programs

- Agricultural Engineering
- Biotechnology
- Bioinformatics
- Biomedical Engineering
- Chemical Engineering
- Civil Engineering
- Computer Science Engineering
- CSE - Artificial Intelligence & Machine Learning
- CSE - Cyber Security
- CSE - Computer Science & Business Systems
- CSE - Data Science
- CSE - Internet of Things (IoT)
- Electronics and Communication Engg.
- Electronics and Communication Engg. - VLSI
- Electrical and Electronics Engineering
- Food Technology
- Information Technology
- Mechanical Engg
- Robotics & Automation
- Textile Technology / Technical Textile
- BBA
- BCA
- B.Sc (MSCs)
- B.Sc (Hons) Agriculture
- B.Sc (Actuarial Science | Data Science | Psychology)
- B.Pharmacy
- Pharm.D
- BA LLB (Hons)
- BBA LLB (Hons)
- Diploma - CSE | ECE | EEE | MECH

Post-Graduate Programs

- M.Tech (VLSI | Power Electronics and Drives | CSE | Electric Vehicle Technology | Food Processing Technology | Machine Design | Farm Machinery | Structural Engineering | Biotechnology | Internet of Things)
- MBA
- MCA
- BBA+MBA (5 yrs Integrated Course)
- M.A. - English
- M.Sc - Data Science
- M.Sc - Chemistry
- M.Sc - Organic Chemistry
- M.Sc - Psychology
- M. Pharmacy

Ph.D. in Engineering, Science & Humanities, Management and Pharmacy.

COURSES OFFERED IN HYDERABAD

Undergraduate Programs

- Biotechnology
- Bioinformatics
- Computer Science Engineering
- CSE - Artificial Intelligence & Machine Learning
- CSE - Cyber Security
- CSE - Data Science
- ECE
- Information Technology
- BBA
- BCA
- B.Com
- B.Sc (Psychology)
- B.Pharmacy

Post-Graduate Programs

- M.Tech (CSE | VLSI | Embedded System | EV Technology)
- MBA
- MCA
- M.Sc - Data Science
- M.Sc - Psychology
- M.Sc - Pharmaceutical Chemistry

Ph.D

(CSE | ECE | Management | Chemistry | Physics | Biotechnology)

ఈ లక్ష్యాలను సాధించడానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు...

- విద్యార్థుల ప్రణాళికలో ప్రాజెక్ట్ ఆధారిత పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా ఇప్పుడున్న ఐటీ ఉద్యోగాలు అందుకోవడానికి అన్ని కోర్సుల్లో కంప్యూటర్స్‌కు సంబంధించిన అనేక అంశాలను **30% నుంచి 40%** వరకు చేర్చటం.
- బహుళజాతి సంస్థలకు అవసరమైన టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి ప్రతి కోర్సులో ప్రాజెక్టులను విద్యార్థులు కలిసి నిర్వహించేలా చూడటం.
- ప్రాక్టికల్ ఓరియెంటెడ్ టెక్నికల్ శిక్షణ.
- కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచటానికి కేంబ్రిడ్జి యూనివర్సిటీతో ఒప్పందం.
- విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌తోపాటు ఇతర కాంపిటీటివ్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- శారీరక దృఢత్వానికి (ఫిజికల్ ఫిట్‌నెస్) అత్యంత ప్రాధాన్యతనిచ్చి వాటికి మార్కులను కేటాయించి, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండేలా చూడటం.
- **ఈ ప్రయత్నాలన్నింటి వలనే ప్రతి విద్యార్థి విషయపరిజ్ఞానంతో పాటు స్పష్టమైన భావప్రకటన, టీమ్‌స్పిరిట్, సృజనాత్మకతతో కూడిన పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణం జరిగి అనేక మల్టీనేషనల్ కంపెనీల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించగలిగారు.**

85-90 శాతం ఉద్యోగాలు*
10-15 శాతం ఉన్నత చదువులు

ప్రతిభకు ప్రోత్సాహం (స్కాలర్‌షిప్పులు)

- జేఈఈ, ఎంసెట్, వీశాట్, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్పులు.
- ప్రతి ఏడాది రూ. 16 కోట్ల నుంచి రూ. 20 కోట్లకు పైగా స్కాలర్‌షిప్పులు.

వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్

మెరిట్ ఆధారంగా B.Tech/B.Pharmacy/Pharm-D B.Sc (Hons) Agriculture స్కాలర్‌షిప్‌లు

Scholarships*		75%	50%	25%	10%
V-SAT (Rank)		-	1 - 50	51 - 200	201 - 2000
JEE Mains (Percentile)*		Above 95	89 - 94.9	80 - 88.9	70 - 79.9
EAPCET (Rank) (AP & TS)	MPC	Below 10000	10001-20000	20001-35000	35001-40000
	BiPC	Below 4000	4001-10000	10001-25000	25001-35000
NEET (State Rank)		Below 10000	10001-15000	15001-25000	25001-35000
CBSE + 2		-	Above 450	425 - 449	375-424
AP / TS (Inter Marks)		-	Above 970	950 - 969	920-949

గమనిక : ఇంటర్‌లో 60% కి పైగా సాధించిన విద్యార్థులు మాత్రమే అడ్మిషన్‌కు అర్హులు

రెండు తెలుగు రాష్ట్రాలలో ABET (అమెరికా) అక్రిడిటేషన్ సాధించిన మొట్టమొదటి యూనివర్సిటీ

విజ్ఞాన్స్

Foundation for Science, Technology & Research

(డీమ్డ్ టు బీ యూనివర్సిటీ)

(Estd u/s 3 of UGC Act of 1956)

GUNTUR | HYDERABAD

ABET (CSE, EEE, ECE, MECH, BT) | NAAC A+ GRADE | NIRF 72nd RANK

వడ్లమూడి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
Cell : 7799 427 427, 79819 89595
99499 83666, 95815 08798

రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర, దేశ్‌ముఖి, హైదరాబాద్
Cell : 93984 40311, 98661 81233

విజయవాడ, పశ్చిమ గోదావరి - 88855 59373, 99515 26483 గుంటూరు, నెల్లూరు, ఒంగోలు - 83286 66589 వైజాగ్, తూర్పు గోదావరి - 91004 68711, 98855 58433 ఖమ్మం - 93942 44999 రాయలసీమ - 80999 16859 రంగారెడ్డి - 63005 86164, 63028 27990 వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ - 96767 06159 నల్గొండ, మిర్యాలగూడ - 63011 44266

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె మే 20కి వాయిదా

- లేబర్ అధికారుల సమక్షంలో చర్చలు

ప్రజాశక్తి-గ్రేటర్ విశాఖబ్యూరో

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తున్న యాజమాన్య చర్యలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె మే 20వ తేదీ నాటికి వాయిదా పడింది. విశాఖలో లేబర్ అధికారుల సమక్షంలో మంగళవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు యాజమాన్య ప్రతినిధులు, అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకుల మధ్య చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధులు హామీ ఇస్తూ బుధవారం నుంచి మే 20 వరకు కొత్తగా కాంట్రాక్ట్ కార్మికులు ఎవరినీ తొలగించబోమని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల విషయంలోనూ మరోసారి చర్చలు జరుపుతామని తెలిపారు. దీంతో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు నిరవదిక సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

కరువు మండలాల్లో వేసవిలో మధ్యాహ్న భోజనం

- పిల్‌పై నేడు విచారణ చేయనున్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు వేసవి సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలంటూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. జాతీయ ఆహార భద్రత చట్టం 2013లోని సెక్షన్ 5 ప్రకారం 14 ఏళ్లు లేదా 8వ తరగతి వచ్చేంత వరకు ఉచిత పోషకాహారం పొందడం విద్యార్థుల హక్కంటూ కాకినాడకు చెందిన కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ పిల్ వేశారు. 'ఆహారం పెట్టేలా చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్రం 2008 నుంచి 9, 10 తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తోంది. గతేడాది రాష్ట్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 87 కరువు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో విద్యార్థులకు ప్రధాన మంత్రి పోషణ్ పథకం కింద మధ్యాహ్న భోజన వసతి సౌకర్యం కల్పించాలి. ఈ మేరకు గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది' అని దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు బుధవారం విచారణ చేయనుంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

20న విజయవాడలో ప్రజారోగ్య సదస్సు రాష్ట్ర స్థాయి సెమినార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో ఈ నెల 20న రాష్ట్ర స్థాయి ఆరోగ్య సదస్సు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవి రమణయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక గౌరవాధ్యక్షులు కెవిఎస్ సాయి ప్రసాద్ తెలిపారు. విజయవాడ బాలోత్సవభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 20న జరిగే సదస్సులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, ఐఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి.రాంప్రసాద్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.పూర్ణానంద్, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్, ప్రజారోగ్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు హాజరవుతారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారోగ్యవేదిక జి.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ సదస్సులో మేథావులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యరంగ ఉద్యోగులు, మెడికల్, పారా మెడికల్ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు బి.రవికుమార్ పాల్గొన్నారు.

సిద్ధరామయ్యపై విచారణ కొనసాగించండి

కర్ణాటక కోర్టు ఉత్తర్వులు

బెంగళూరు : ముడా కుంభకోణం కేసులో కర్ణాటకలో ప్రత్యేక కోర్టు మంగళవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణను కొనసాగించాలని ఆదేశించింది. లోకాయుక్త పోలీసులు పూర్తి దర్యాప్తు చేపట్టాలని, అప్పటివరకు ఎటువంటి ఆదేశాలు ఉండవని కోర్టు పేర్కొంది. లోకాయుక్త నివేదిక సముచితమని భావిస్తే.. ఆ నివేదికపై అభ్యంతర పిటిషన్ దాఖలు చేయవచ్చని ఇడిని అనుమతించింది. ఈ కేసుపై విచారణను మే 7కి వాయిదా వేసింది.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా
25న కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సు

- లేబర్ కోడ్‌ల పేరుతో కేంద్రం అరాచకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అభివాదం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా మే 20న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఈ నెల 25న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు. సమ్మెకు సన్నాహకంగా మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో కార్మిక సంఘాల సమావేశం కన్వీనర్ వి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. దీనికి సిఐటియు నుండి రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు, ఎ వెంకటేశ్వరరావు, ఎఐటియుసి తరపున అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర, వెంకట సుబ్బయ్య, రాధాకృష్ణమూర్తి, వైఎస్‌ఆర్‌టియుసి తరపున అధ్యక్షులు గౌతంరెడ్డి, ఐఎఫ్‌టియు తరపున ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఎఐఎఫ్‌టియు తరపున జాస్తి కిషోర్, లక్ష్మణరావు, ఎఐయుటియుసి తరపున సుధీర్‌బాబు, టియుసిసి నాయకులు మరీదు ప్రసాద్‌బాబు, సంయుక్త కిసాన్ మోర్చా తరపున సీనియర్ నాయకులు వై కేశవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారు వివరించారు. కన్వీనర్ వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. లేబర్‌కోడ్‌ల పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడంతోపాటు వారిని బానిసలుగా మారుస్తోందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకు వీలుగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. దేశాన్ని ఆర్థికంగా నిర్మించే కార్మికుల పట్ల కేంద్రం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందన్నారు. రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికరంగం మొత్తం వద్దని చెబుతున్నా లేబర్‌కోడ్‌లను అమల్లోకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారతారని, కార్పొరేట్ దోపిడీని ప్రశ్నించే హక్కును కోల్పోతారని అన్నారు. గౌతంరెడ్డి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు చట్టపరంగా అన్యాయమైనవని పేర్కొన్నారు. వీటిపై ప్రత్యక్షంగా పోరాటం నిర్వహించాలని తెలిపారు. జాస్తి కిషోర్ మాట్లాడుతూ.. సమ్మెకు అన్ని సంఘాల మద్దతు తీసుకుని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్రం అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలను అడ్డుకోవాలన్నారు. సుధీర్‌బాబు, మరీదు ప్రసాద్‌బాబు, వై కేశవరావు తదితరులు మాట్లాడారు. 25న జరిగే రాష్ట్ర సదస్సులో సమ్మె సన్నాహక కార్యక్రమాన్ని నిర్ణయిస్తామని తెలిపారు. దీనికి అన్ని జిల్లాల నుండి కార్మిక సంఘాల నాయకులు హాజరవుతారని అన్నారు. లేబర్‌కోడ్‌లపై ప్రజలకు వివరించి ఆందోళనలో వారిని భాగస్వాములను చేయాలని నిర్ణయించారు.

యాస్మిన్ మృతిపై సమగ్ర విచారణ

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్న యాస్మిన్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కులాంతర వివాహం కావడంతో మొదటి నుంచి అమ్మాయి తల్లిదండ్రులు వారి ప్రేమను అంగీకరించకపోవడం చూస్తే యాస్మిన్ మరణం అనుమానాలకు తావిస్తుందని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాస్మిన్ భర్త పరువు హత్యగా చెప్పినా ఇప్పటి వరకూ విచారణ చేపట్టకపోవడాన్ని తప్పుబట్టారు. తండ్రి అనారోగ్యంతో ఉన్నాడని యాస్మిన్‌ను తీసుకెళ్లిన గంటకే మరణవార్త వినడం దుర్మార్గమన్నారు.

అంబేద్కర్ స్మృతివనం నిర్వహణకు పిపిపి విధానం వొద్దు

విజయవాడలోని పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనం నిర్వహణను పిపిపి విధానంలో చేపట్టాలనే ఆలోచన విరమించుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి లేఖ రాశారు. స్మృతివనం నిర్వహణ కోసం శాశ్వత నిధిని ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడపాలని కోరారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

కాకినాడ జిల్లా శంఖవరం దళిత పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన దుండగులను గుర్తించి కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లేనని, ఇలాంటి విద్వేష చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

అంగన్వాడీల సమస్యలపై 21న ధర్నా

- ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21న విజయవాడలోని అలంకార్ సెంటర్‌లో ధర్నా చేయనున్నట్లు చెప్పారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్లకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ మంగళవారం డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని మెయిల్ చేశారు. రాష్ట్రంలో సుమారు 6,830 సెంటర్లు మినీ అంగన్వాడీ కేంద్రాలుగా నడుస్తున్నాయని, ఈ సెంటర్లు ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల్లోని పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. వీరు వర్కర్, హెల్పర్ ఇద్దరి పనులు చేయాల్సి రావడంతో పనిభారం పెరిగిందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అసెంబ్లీ సమావేశాల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చామని ప్రకటన చేశారని, ఇప్పటి వరకూ ఉత్తర్వులు రాలేదన్నారు. అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు కొత్తగా బాల సంజీవని యాప్‌లో రకరకాల మార్పులు చేశారని, వర్కర్లు, హెల్పర్లకు మే నెలలో వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. అదే విధంగా ఖాళీ పోస్టులకు పదోన్నతులు కల్పించడం, మినీలకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వడం, గ్రేడ్-2 సూపర్ వైజర్ పోస్టుల్లో మినీ వర్కర్లకే అవకాశం కల్పించడం, మెనూ ఛార్జీలు పెంచడం, అదనపు హెల్పర్‌లను కేటాయించడం వంటి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

వక్ఫ్ భూములను దోచుకునే కుట్ర

- సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి
- ముస్లిము సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - కోడుమూరు రూరల్

ర్యాలీలో పాల్గొన్న ముస్లిము నాయకులు

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో ముస్లిములు నిరసన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ షాదిఖానా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్, గ్రామీణ ప్రాంతాల ముస్లిము సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుభాన్, ముస్లిము మైనారిటీ నాయకులు ఇంతియాజ్‌బాషా, ముఫ్తి మన్సూర్ సాబ్, హఫీస్, అజీమ్ మాట్లాడారు. ఎన్నికల ముందు 'సబ్‌కా వికాస్ సబ్‌కా సాత్' అని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిము మైనారిటీలపై దాడులు చేస్తోందని విమర్శించారు. ఇందుకు ఎన్ఆర్‌సి, యుసిసి, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు వంటివి ఉదాహరణ అని చెప్పారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్ఫ్ బోర్డును రద్దు చేసి ముస్లిముల మనోభావాలను దెబ్బతీసిందని, వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వానికో లేదా ఏ సంస్థకో చెందినవి కావని, ముస్లిముల అభివృద్ధి కోసం పూర్వీకులు దానధర్మాలు చేసి ఇచ్చిన ఆస్తులని స్పష్టం చేశారు. ఈ ఆస్తులపై బిజెపి ప్రభుత్వం కన్నేసిందని, సవరణ పేరుతో వాటిని దోచుకోవాలని కుట్ర పన్నుతోందని తెలిపారు. ఈ చట్టానికి మద్దతు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ముస్లిములకు రక్షణగా ఉంటామని ఎన్నికలకు ముందు చెప్పి, ఇప్పుడు వెన్నుపోటు పొడవడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ముస్లిము పండితులు, ఉలమాలు, మేధావులు ప్రాణాలర్పించారని, ఆ చరిత్రను బిజెపి ఒకసారి చదువుకోవాలని సూచించారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీజ్ అజీమ్ సాబ్, అప్సరఫారూఖ్, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, ఆఫీస్ హాజీ సాబ్, సాజిద్ అలీ, మాఖబుల్ మౌలానా రహంతుల్లా, షఫీ అమీర్ సాబ్, ఆవాజ్ నాయకులు ఆర్ ఖాజా, మహమ్మద్, ముతవల్లి బషీర్ భాయ్, గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిము సోదరులు పాల్గొన్నారు.

పిల్లల అక్రమ రవాణా జరిగితే ఆస్పత్రుల లైసెన్స్ రద్దు

- అక్రమ రవాణా నిరోధం, కేసుల పరిష్కారానికి సుప్రీం మార్గదర్శకాలు
- చిన్నారుల అక్రమ రవాణా కేసుల్లో విచారణ స్థితి తెలపాలని, ఆరు నెలల్లో పూర్తిచేయాలని హైకోర్టులకు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'ఎవరైనా మహిళ ప్రసవించడానికి హాస్పిటల్‌కు వచ్చినప్పుడు, ఆమెకు పుట్టిన నవజాత శిశువును అన్ని విధాలుగా కాపాడడం ఆ ఆస్పత్రి బాధ్యత. ఒకవేళ ఆస్పత్రి నుంచి ఆ నవజాత శిశువు అక్రమ రవాణా జరిగితే ఆ ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేయాలి' అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. చిన్నారుల అక్రమ రవాణాకు సంబంధించిన కేసులో మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం 95 పేజీలతో కూడిన తీర్పును వెలువరించింది. ఇందులో 92 కీలక అంశాలను ప్రస్తావిస్తూ ధర్మాసనం ముందున్న అన్ని పిటిషన్లను ముగించింది. ఈ సందర్భంగా యుపిలో పిల్లల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న 13 మందికి అలహాబాద్ హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ తీర్పుపై కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ చేయకపోవడాన్ని తప్పుబట్టింది. చైల్డ్ ట్రాఫికింగ్‌కు సంబంధించి బాధితులు పింకితోపాటు మరో 17 స్పెషల్ లీవ్ పిటిషన్లపై తీర్పులో కీలక అంశాలను ప్రస్తావించింది. ఆస్పత్రిలో జన్మించిన నవజాత శిశువు అక్రమ రవాణా జరిగితే ఆ ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేయాలని స్పష్టం చేసింది. తీర్పు ప్రతుల్ని అన్ని హైకోర్టులకు, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదేశాలను హోంశాఖ, మహిళా-శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలకు పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

మార్గదర్శకాలు

దేశంలో పిల్లల అక్రమ రవాణా కేసుల స్థితిగతులపై పూర్తి వివరాలు సమర్పించాలని, విచారణలు ఆరు నెలల్లోపు పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. సమయం సరిపోదు అనుకుంటే ప్రతిరోజూ ఆ కేసులను విచారణ చేపట్టాలని పేర్కొంది. అపహరణకు గురైన పిల్లలను గుర్తించి విద్యా చట్టం కింద వారిని పాఠశాలల్లో చేర్పించాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఎవరైనా పాటించకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఒక మీడియా సంస్థ నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఢిల్లీ లోపల, బయట అక్రమ రవాణా గ్యాంగ్‌లకు సంబంధించిన కేసులో పోలీసులు తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. ఈ అంశంపై ఈ నెల 21న విచారణ చేపడతామని వెల్లడించింది.

మరణం కంటే దారుణమైంది

తీర్పులో భాగంగా పిల్లల తల్లిదండ్రులకు సర్వోన్నత న్యాయస్థానం పలు సూచనలు చేసింది. 'పిల్లలు చనిపోయినప్పటికంటే, అపహరణకు గురైనప్పుడు తల్లిదండ్రులు ఎదుర్కొనే బాధ, వేదన భిన్నమైంది. పిల్లలు చనిపోయినప్పుడు కాలక్రమేణా మరిచిపోతారు కానీ, పిల్లలు తప్పిపోయి కనిపించనప్పుడు జీవితాంతం బాధ అనుభవించాల్సి ఉంటుంది. ఇది మరణం కంటే దారుణమైంది' అని పేర్కొంది.

నెట్‌వర్క్‌గా కిడ్నాపర్లు

చైల్డ్ ట్రాఫికింగ్‌లో కిడ్నాపర్లు తమ స్మార్ట్ ఫోన్ల ద్వారా నెట్‌వర్క్‌గా పని చేస్తున్నారని, ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు, కొనుగోలు చేసేందుకు వాటిని వినియోగిస్తున్నారని ప్రస్తావించింది.

కేసు నేపథ్యం

కొన్ని రోజుల క్రితం ఉత్తర ప్రదేశ్‌లోని ఓ ఆస్పత్రిలో నవజాత శిశువు అపహరణకు గురవడంతో దర్యాప్తు చేసిన పోలీసులు అంతర్రాష్ట్ర ముఠా ఈ వ్యవహారంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు వెళ్లడంతో.. 13 మంది నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై బాధిత తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వ్యవస్థీకృతంగా పిల్లల అక్రమ రవాణా జరుగుతోందంటూ యుపికి చెందిన సంజయ్, మరో 17 మంది పిటిషన్లు వేశారు. ఢిల్లీలోని ఓ ధనిక వ్యక్తికి యుపిలో జన్మించిన పసికందును ఆ ముఠా రూ.5 లక్షలకు విక్రయించిందని సంజయ్ తరపు సీనియర్ న్యాయవాది అపర్ణభట్.. ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో బెయిల్ ఎలా మంజూరు చేస్తారని అలహాబాద్ హైకోర్టును సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

'అలహాబాద్ హైకోర్టు నిర్ణయంతో విభేదిస్తున్నాం. కనీసం ప్రతివారం పోలీస్‌స్టేషన్‌కు హాజరు కావాలని షరతు విధిస్తే బాగుండేది. ప్రస్తుతం నిందితుల జాడను పోలీసులు కోల్పోయారు. వారు సమాజానికి పెద్ద ముప్పు. పిల్లల అక్రమ రవాణాకు వాళ్లు నిరంతరం ప్రయత్నాలు చేస్తుంటారు' అంటూ ఘాటుగా స్పందించింది. అలహాబాద్ హైకోర్టు తీరును తప్పుబడుతున్నామన్నారు. నిందితులందరూ లొంగిపోవాలని, వారిని కస్టడీకి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. రెండు వారాల్లో కేసులను సెషన్స్ కోర్టుకు అప్పగించాలని వారణాసి సిజెఎం, ఎసిఎంఎలకు ఉత్తర్వులు జారీ చేసింది. బెయిల్ మంజూరైతే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని సుప్రీంకోర్టు.. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అప్పీల్‌కు వెళ్లాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి కలగలేదా? అంటూ తీవ్ర స్థాయిలో మందలించింది.

పాఠ్య పుస్తకాలలో కేంద్ర ప్రభుత్వ ప్రచారం!

- ఎన్‌సిఇఆర్‌టి ఏడో తరగతి పుస్తకంలో కేంద్ర పథకాలు
- విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నారన్న విద్యావేత్తలు

న్యూఢిల్లీ : ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాలలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రచారం కన్పిస్తోంది. ఏడో తరగతికి చెందిన ఆంగ్ల పుస్తకంలో కేంద్ర పథకాలను వివరించారు. వాటిపై ప్రజలలో అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ప్రభుత్వ అనుకూల ప్రచారాన్ని మరింత ఉధృతంగా సాగించడానికి విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నారని విద్యావేత్తలు మండిపడుతున్నారు. 'పూర్వి' పేరుతో ఉన్న పాఠ్య పుస్తకం ప్రభుత్వ డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా చర్యలను ప్రశంసలతో ముంచెత్తింది. ఈ పుస్తకానికి ఎన్‌సిఇఆర్‌టి అకడమిక్ కోఆర్డినేటర్ కీర్తి కపూర్ పరిచయ వాక్యాలు రాస్తూ ప్రతి ఛాప్టర్‌లోనూ అనేక కొత్త అంశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. 'లెట్ అజ్ లిజన్', 'లెట్ అజ్ ఎక్స్‌ప్లోర్' వంటి వాటిని ఆయన ఉదహరిస్తూ విద్యార్థులు పాఠాలనే కాకుండా ఇతర విషయాలు కూడా తెలుసుకోవాలని సుద్దులు చెప్పారు.

'లెట్ అజ్ ఎక్స్‌ప్లోర్' అనే సెక్షన్‌లో ప్రభుత్వ పథకాలను ఏకరువు పెట్టారు. 'బాలికల విద్య కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది. బేటీ బచావ్ బేటీ పఢావ్, బాలికా సమృద్ధి యోజన, సమగ్ర శిక్షా పథకం-కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు వంటి పథకాలు ఉన్నాయి. ఇంటర్నెట్ నుండి కానీ మీ ఉపాధ్యాయుల నుండి కానీ అలాంటి మరిన్ని పథకాలను గురించి తెలుసుకోండి. వాటిపై మీ పొరుగువారికి అవగాహన కల్పించండి' అని అందులో సూచించారు. మరో చోట విద్యార్థికి, అతని తల్లికి మధ్య జరిగిన సంభాషణను వివరించారు. డిజిటల్ ఇండియాను ఆమె ప్రశంసిస్తూ అది కంటిచూపు కరువైన వారికి ఎంతగానో ఉపయోగపడుతోందని కుమారుడికి చెప్పారు.

ఇక మరో కథలో గోశాలను సందర్శించాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఉపాధ్యాయుడితో కలిసి గోశాలకు వెళ్లి అక్కడి ఆవులను ఎలా సంరక్షిస్తున్నారో పరిశీలించండని సూచించారు. 'ది టన్నెల్' అనే స్టోరీలోని 'లెట్ అజ్ ఎక్స్‌ప్లోర్' సెక్షన్‌లో జాతికి గర్వకారణమైన అటల్ టన్నెల్ 9.02 కిలోమీటర్ల పొడవు ఉన్నదని చెప్పారు. ట్రావెల్ అనే కవితకు చెందిన సెక్షన్‌లో మేక్ ఇన్ ఇండియాను కొనియాడారు. ఈ పుస్తకంలో ఒక లేఖ కూడా ఉంది. జాతీయ వార్ మెమోరియల్‌ను 2019 ఫిబ్రవరిలో నరేంద్ర మోడీ ఆవిష్కరించారని ఆ లేఖలో ఒక విద్యార్థి తన మిత్రునికి తెలియజేశాడు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలంటూ పాఠ్య పుస్తకంలో విద్యార్థులను కోరడమంటే ప్రభుత్వం తన ప్రచారం కోసం చేసిన ప్రకటన తప్ప మరోటి కాదని ఢిల్లీ యూనివర్సిటీ మాజీ డీన్, ఎన్సీఈఆర్టీ ప్రాథమిక పాఠ్య పుస్తకాల అభివృద్ధి కమిటీల మాజీ ఛైర్‌పర్సన్ అనితా రాంపాల్ మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం కోసం పాఠ్య పుస్తకాలను, విద్యార్థులను వాడుకోకూడదని చెప్పారు. ఆంగ్ల పాఠ్య పుస్తకంలో గోశాల వంటి సంస్కృత పదాలను, ప్రాచీన వైద్య పద్ధతులను వాడడం అభ్యంతరకరమని అన్నారు. కాగా ఇతర పాఠ్య పుస్తకాలలోనూ ఇలాంటి ప్రచార వ్యూహమే కన్పించింది. ఉదాహరణకు ఆరో తరగతి ఆంగ్ల పుస్తకం 'పూర్వి'లో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ప్రస్తావనలు ఉన్నాయి.

రఘురామ కేసులో డాక్టర్ ప్రభావతి పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కస్టడీయల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ప్రభావతి దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా అందుబాటులో లేకపోవడంతో విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది. రఘురామ కస్టడీయల్ టార్చర్ కేసులో ఎలాంటి గాయాలు లేవని గతంలో డాక్టర్ ప్రభావతి నివేదిక ఇచ్చారు. విచారణకు సహకరించడం లేదని గత విచారణ సందర్భంగా కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీంతో ఈ నెల 7, 8 తేదీల్లో దర్యాప్తునకు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించకపోతే, మధ్యంతర ఉపశమనం రద్దు చేస్తామని హెచ్చరించింది. దీంతో ప్రభావతి విచారణకు హాజరయ్యారు. ఆమె విచారణకు హాజరైన అనంతరం పిటిషన్ తొలిసారి విచారణకు వచ్చింది. అయితే ప్రభుత్వం తరపున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా అందుబాటులో లేకపోవడంతో విచారణ వాయిదా వేశారు.

వివేకా హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వైఎస్ వివేకా కుమార్తె సునీతా రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి పాత్రపై సిజెఐ ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి తప్పుడు ప్రచారం చేసిన వారిలో ఉదయ్‌కుమార్ రెడ్డి ఒకరని సునీత తరపు న్యాయవాదులు ధర్మాసనానికి తెలిపారు. గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారని పేర్కొన్నారు. దీంతో ధర్మాసనం ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో గతంలో దాఖలైన వైఎస్ అవినాష్‌రెడ్డి సహా మిగతా నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లకు జత చేసి విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది. గతంలో దాఖలైన పిటిషన్లతో ఈ పిటిషన్‌ను జత చేయాలని ఆదేశించింది.

చిత్తూరు జిల్లాలో ప్రైవేటు హోమియోపతి కళాశాల

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిత్తూరు జిల్లాకు కొత్త ప్రైవేటు హోమియోపతి కళాశాల మంజూరు చేసినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, ముత్తిరేవుల గ్రామంలో శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన హోమియోపతి కళాశాల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటేశ్వరా హోమియోపతి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ పేరుతో ఏర్పాటు చేసే కొత్త ప్రైవేట్ కళశాలలో ప్రతియేటా 100 మంది విద్యార్థులకు అడ్మిషన్లు మంజూరు చేస్తారన్నారు. సొసైటీలో ఇప్పటికే 50 పడకల ఆస్పత్రి ఉందన్నారు. రాష్ట్రంలో 7 హోమియోపతి కళాశాలలు ఉన్నాయని, ఐదున్నరేళ్ల బిహెచ్ఎంఎస్ కోర్సులో ఏడాదికి 500 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అడ్మిషన్లు పొందుతున్నట్లు చెప్పారు. వీటిలో గుడివాడ, రాజమండ్రి, కడపలో 3 ప్రభుత్వ హోమియోపతి కళాశాలలు, గుంతకల్లు, తిరుపతి, తాడేపల్లిగూడెం, విజయనగరంలలో 4 ప్రైవేటు హోమియోపతి కళాశాలలు ఉన్నాయని తెలిపారు.

ఎంబిబిఎస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్‌పై సమగ్ర విచారణ

విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిన ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్ర నివేదికను అందజేయాలని డిఎంఇ డాక్టర్ నరసింహను ఆదేశించారు. ఈ ఘటనకు దారి తీసిన వ్యవస్థాగత లోపాలపై దృష్టి సారించి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 253 | విజయవాడ, బుధవారం 16 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 16 April 2025 | Rs

ఎంఎ బేబీకి క్యూబా రాయబారి అభినందనలు

- పార్టీ కేంద్ర కార్యాలయం సందర్శన

7

చరిత్ర సృష్టించిన పంజాబ్

8

- 112 పరుగుల ఛేదనలో 95పరుగులకే ప్రత్యర్థి జట్టు కట్టడి
- 16పరుగుల తేడాతో నైట్‌రైడర్స్‌పై గెలుపు

ఎస్‌సి వర్గీకరణకు ఆర్డినెన్స్

- కేబినెట్ ఆమోదముద్ర
- "పబ్లిక్" కంపెనీగా ఎపిఎండిసి
- కుప్పంలో కేంద్రీయ విద్యాలయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్‌సి వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రూపొందించిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 59 షెడ్యూల్ కులాలను, వెనుకబాటుతనం, సామాజిక చైతన్యం ఆధారంగా రిజర్వేషన్ల కోసం మూడు కేటగిరీలుగా విభజించినట్లు కేబినెట్ సమావేశ నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్‌లు తెలిపారు. గ్రూప్-1 కింద 12 కులాలకు ఒక శాతం రిజర్వేషన్, గ్రూప్-2 కింద 18కులాలకు 6.5శాతం, గ్రూప్-3 కింద 29కులాలకు 7.5శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ ఆర్డినెన్స్ రెండు మూడు రోజుల్లో 26 జిల్లాల్లో అమల్లోకి వస్తుందని, అనంతరం డిఎస్‌సి నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు. జనగణన పూర్తయిన తర్వాత జిల్లాల యూనిట్‌గా ఎస్‌సి వర్గీకరణను అమలు చేస్తామని తెలిపారు. ఎపిఎండిసిని పబ్లిక్ కంపెనీగా మార్చడంతో పాటు, రూ.9వేలకోట్ల బాండ్లను జారీ చేసేందుకు అనుమతించే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

సిఆర్‌డిఎ పరిధికి సంబంధించిన రెండు పనులు శాసనసభ భవనం (రూ.617.33కోట్లు), హైకోర్టు భవనం రూ. 786.05కోట్ల పనులను ఎల్-1 బిడ్డర్లకు అప్పగించేందుకు ఎపిసిఆర్‌డిఎ అథారిటీ చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది.

మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మరికొన్ని నిర్ణయాలు

. విశాఖలోని ఐటి హిల్ నెంబరు 3లో రూ.1370 కోట్ల పెట్టుబడితో ఐటి క్యాంపస్ ఏర్పాటు,12వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌కు 21.16 ఎరాల భూమి కేటాయింపు.

- విజయనగరంలో మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా సమగ్ర ఉక్కు ప్లాంట్ విస్తరణ. విశాఖలో ఆర్సాక్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డేటా సెంటర్, ఐటి క్యాంపస్ ఏర్పాటు
- రాష్ట్రంలో డేటా ఆధారిత ప్రణాళిక, సామర్థ్య నిర్మాణం ద్వారా వాతావరణ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేసేందుకు నగరాల కోసం రాష్ట్ర వాతావరణ కేంద్రం (ఎస్-సి3) ఏర్పాటు
- ఎపిసిపిడిసిఎల్ పరిధిలోని మూడు పాత జిల్లాల్లో మిగిలిన 199కు సంబంధించిన 11కెవి మిశ్రమ వ్యవసాయ ఫీడర్ల విభజన పనులు చేపట్టడానికి డిపిఆర్‌కు ఆమోదం.
- ఒడిస్సా పవర్ కన్సార్టియం లిమిటెడ్‌కు బలిమెల(చిత్రకొండ) ఆనకట్ట పవర్ హౌస్ (2-30 ఎండబ్ల్యు), జాలాపుట్ డ్యామ్ పవర్‌హౌస్ (3-6ఎండబ్ల్యు) కేటాయింపుకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదం.
- నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్‌కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎపిఐఐసికి ఉచితంగా కేటాయింపు. ఇదే మండలంలోని నేలటూరులో మరో ఇండస్ట్రియల్ పార్కు కోసం 220.81 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎపిఐఐసికి ఉచితంగా కేటాయింపు.
- పూల సుబ్బయ్య వెలిగొండలోని 2,4 ప్యాకేజీలకు సంబంధించి నల్లమలజలాశయాన్ని నింపడానికి ,అవసరమైన కీలక పనులకు రూ.106.39 కోట్ల పరిపాలన ఆమోదానికి చేసిన ప్రతిపాదనలకు ఆమోదం.
- పోలవరం ప్రాజెక్టు మిగిలిన హెడ్ వర్క్ పనులు అప్పగించిన నవయుగ ఇంజనీరింగ్‌కంపెనీ లిమిటెడ్ కు రూ.57.56కోట్ల మొత్తాన్ని తుది బిల్లుతో పాటు చెల్లించాల్సిన 36.37కోట్లు చెల్లించేందుకు ఆమోదం.

మే 2న అమరావతి పునఃప్రారంభం

6

- హాజరుకానున్న ప్రధాని
- అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలి
- మంత్రులతో చంద్రబాబు

కొత్తగా 2,260 టీచర్ పోస్టులు

- 1,136 ఎస్జిటి, 1,124 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు
- డిఎస్సితో పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టుల్లో ఎస్‌జిటి పోస్టులు 1,136 ఉండగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 1,124 ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మిగులు పోస్టులైన 860ని కూడా ఈ కేటగిరిలోకి తీసుకువచ్చారు. జిల్లా ఎంపిక కమిటీ (డిఎస్సి)తో ఈ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆటిజం సహా మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు విద్యను బోధించేందుకు ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను ప్రభుత్వం చేపట్టింది. పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌ను ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ఆదేశించింది.

(జిల్లాల వారీగా మంజూరు చేసిన పోస్టుల వివరాల పట్టిక.. 5వ పేజీలో)

భీమవరంలో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నేతలు, ఆక్వా రైతులు

ఆక్వాకు రిలీఫ్ ప్యాకేజీ ప్రకటించాలి

- సిఎం చెప్పినా అమలు కాని వంద కౌంట్ ధర రూ.220
- పి-4, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏమయ్యాయి?
- ఫీడ్, సీడ్ ధరలు తగ్గించి ఆదుకోవాలి
- ఆక్వా రైతుల సదస్సులో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- భీమవరం

సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రిలీఫ్ ప్యాకేజీని తక్షణం ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ట్రంప్ టారిఫ్‌లతో పది రోజుల నుంచి ఆక్వా రైతులకు కంటి మీద కునుకులేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. సుంకాలపై అమెరికా 90 రోజులు మినహాయింపు ఇచ్చినా సిండికేట్ మాయాజాలం పాత ధరకే రొయ్యలను కొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వంద కౌంట్ కిలో రొయ్యల ఉత్పత్తికి రూ.260 ఖర్చవుతోందని, గిట్టుబాటు ధర కల్పించడం మానేసి ముఖ్యమంత్రి చంద్రబాబు కిలో రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతిదారులకు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఈ ధర కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిపిఎం ఆధ్వర్యాన ఆక్వా రైతుల సదస్సు ,మంగళవారం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముఖ్య అతిథి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆక్వా సలహా మండలి జూమ్ సమావేశం సోమవారం జరిగిందని, ప్రభుత్వ పెద్దలు, ఎంఎల్‌ఎలు, మంత్రులు, ఎగుమతిదారులు, పారిశ్రామికవేత్తలు అంతా తిట్టుకుని సమావేశం అర్థాంతరంగా ముగించేశారని తెలిపారు. కనీసం ఆక్వా రంగ సమస్యలపై ఉమ్మడిగా ఆలోచన చేయలేదన్నారు. ఆక్వా రంగ సమస్య అంతర్జాతీయ సమస్య అని తెలిపారు. అమెరికా వాణిజ్య యుద్ధం చేస్తోందన్నారు. ఆక్వా ఉత్పత్తులపై 26 శాతం సుంకాన్ని విధిస్తే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తోందని నిలదీశారు. దేశభక్తుడనని చెప్పుకునే ప్రధాని మంత్రి మోడీకి మన దేశ ప్రయోజనాలు పట్టవా? అని ప్రశ్నించారు. మోడీ, ట్రంప్ స్నేహితులని, అయితే మిగతా 7లో

సోనియా, రాహుల్‌పై ఛార్జిషీట్

నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యలు

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శామ్ పిట్రోడాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ ఛార్జిషీట్ పరిశీలనను ఈ నెల 25కి ఢిల్లీ కోర్టు వాయిదా వేసింది. ఈ నెల 9న ఇడి చార్జిషీట్‌ను దాఖలు చేయగా, మంగళవారం దానిని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే విచారించారు. ప్రాసిక్యూషన్ ప్రస్తుతం చేసిన ఫిర్యాదుపై 25వ తేదీన విచారణ జరపనున్నట్లు కోర్టు పేర్కొంది. ఆ రోజు నాటికి ఇడి, ఐఓల తరపు ప్రత్యేక న్యాయవాది ఈ కేసు డైరీలన్నింటినీ కోర్టుకు అందజేయాలని కోరింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ), 2022లోని 44, 45 సెక్షన్ల కింద ఛార్జిషీట్‌ను దాఖలు చేసినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అనుబంధ ఛార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ విదేశీ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేలను నిందితులుగా చేర్చినట్లు ఇడి అధికారులు తెలిపారు. ఈ కేసులో సంబంధిత ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా ఢిల్లీ, ముంబయి, లక్నో ప్రాపర్టీ రిజిస్ట్రార్లకు ఇడి గత వారం నోటీసులు జారీ చేసింది. ముంబయిలోని బాంద్రా, ఢిల్లీలోని బహదూర్ షా జాఫర్ మార్గ్, లక్నోలోని విశ్వేశ్వర్‌నాథ్ రోడ్‌లలో ఈ ఆస్తులు వున్నాయి. బాంద్రా భవనంలోని 7, 8, 9 అంతస్తులను ఆక్రమించుకున్న జిందాల్ సౌత్ వెస్ట్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు కూడా ఇడి నోటీసులు పంపింది. నెలవారీ అద్దెలను తమకు బదలాయించాలని కోరింది. నేరాల ద్వారా వచ్చిన రూ.988 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించి, జప్తు చేసుకోవడానికి ఇడి చాలా విస్తృత దర్యాప్తు చేసిందని, ఆ తర్వాత వాటిని జప్తు చేసిందని ఇడి అధికారులు తెలిపారు. బిజెపి సీనియర్ నేత సుబ్రమణ్యస్వామి ఇచ్చిన ఫిర్యాదుపై 2014 జూన్ 26న పాటియాలా హౌస్ కోర్టు ఆఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాలపై 2021లో ఇడి దర్యాప్తు ఆరంభమైంది. నిందితులు పలు సందర్భాల్లో తమపై వచ్చిన ఆరోపణలు తిరస్కరించారు. సోనియా, రాహుల్, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్ వంటి ప్రైవేట్ కంపెనీలతో సహా పలువురు రాజకీయ నేతలు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కు చెందిన రూ2 వేల కోట్ల విలువైన ఆస్తులను అక్రమ పద్ధతుల్లో స్వాధీనం చేసుకునేందుకు మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని ఇడి పేర్కొంది.

అడుగంటిన శ్రీశైలం

- డెడ్ స్టోరేజీకి చేరువలో నీటి నిల్వ
- గత నెలలోనే హంద్రీనీవాకు నీరు నిలిపివేత

శ్రీశైలం జలాశయం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల జీవనాడి శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు అడుగంటాయి. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టిఎంసిలు కాగా ప్రస్తుతం డ్యాంలో నీటి నిల్వ 38.6850 టిఎంసిలకు పడిపోయింది. జలాశయ డెడ్ స్టోరేజీ 34 టిఎంసిలు కాగా మిగిలిన 4.6850 టిఎంసిలను మాత్రమే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే విద్యుదుత్పత్తి రూపంలో తెలంగాణ 358.94 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 199.38 టిఎంసిలను కలిపి మొత్తం 558.32 టిఎంసిల నీటిని దిగువ నాగార్జునసాగర్‌కు వదిలేశాయి. అవి కాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా 240 టిఎంసిలను పెన్నా బేసిన్‌కు తరలించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, ముచ్చుమర్రి, మల్యాల తదితర ఎత్తిపోతల పథకాలతో కలిపి ఇప్పటి వరకు శ్రీశైలం నుంచి 646 టిఎంసిల నీటిని విడుదల చేశారు. గత ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిశాయి. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ పొంగిపొర్లాయి. గత ఏడాది అక్టోబర్ 25 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ 215 టిఎంసిలతో కళకళలాడింది. ప్రస్తుతం వేసవి రాకముందే పరిస్థితి తారుమారవుతోంది. శ్రీశైలం జలాశయ గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా జలాశయ నీటి మట్టం 810 అడుగుల వరకు ఉంటే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి నీటిని తీసుకోవచ్చు. అయినా అధికారులు 845 అడుగులు ఉన్నప్పుడే హంద్రీనీవా కాల్వకు నీటి సరఫరా ఆపేశారు. కర్నూలు జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాల్వ వెంట నందికొట్కూరు నుంచి పత్తికొండ వరకు రైతులు రబీలో పంటలు వేశారు. నీటిని ఆపేయడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో వేరుశనగ, మిరప, కూరగాయల సాగు చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లా కసాపురం నుంచి జీడిపల్లి వరకు 20 వేల ఎకరాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఇరు రాష్ట్రాలు విద్యుదుత్పత్తి పేరిట పోటీపడి దిగువకు నీటి విడుదల చేస్తుండడంపై పర్యావరణవేత్తలు, సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లమల అభయారణ్యంలో వన్యప్రాణుల మనుగడకు అవసరమైన మేరకు జలాశయంలో నిల్వలు ఉండేలా చూడాలంటున్నారు.

తుంగభద్రలోనూ తగ్గిన నీటి నిల్వ

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నీటిని అందించే తుంగభద్ర జలాశయంలోనూ వేసవి రాకముందే నీటి నిల్వలు తగ్గుతున్నాయి. తుంగభద్ర జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 105.473 టిఎంసిలు కాగా ప్రస్తుతం 7.11 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1584.67 అడుగులకు చేరింది. గతేడాది ఆగస్టు 11న తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ ప్రమాదవశాత్తు కొట్టుకుపోయింది. దాంతో దాదాపు 40 టిఎంసిల వరకు నీరు వృథాగా పోయింది.

110 మందికి కందుకూరి పురస్కారాలు

- రాష్ట్రస్థాయి అవార్డుకు ముగ్గురు

5

గుంటూరులో మస్తాన్ దర్గా స్వాధీనానికి నోటీసులు

6

ఏమిటీ వ్యాఖ్యలు?

అలహాబాద్ హైకోర్టులో ఏం జరుగుతోంది ?

మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : దేశంలోనే అత్యంత పురాతనమైన, అతిపెద్ద రాజ్యాంగ న్యాయస్థానాల్లో ఒకటైన అలహాబాద్ హైకోర్టు వెలువరిస్తున్న ఉత్తర్వుల్లో ఇటీవల పదేపదే చేస్తున్న కొన్ని న్యాయ వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలను చూస్తుంటే మహిళల పట్ల అనుచిత దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించింది.

మైనర్ బాలిక శరీరాన్ని అసభ్యంగా తాకడం, ఆమె దుస్తులను ఊడదీయ డానికి ప్రయత్నించడం వంటి చర్యలతో సదరు నిందితుడు అత్యాచారానికి యత్నించాడని అనడం సరికాదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా వ్యాఖ్యానించారు. అది జరిగిన కొద్ది రోజులకే, అదే హైకోర్టుకు చెందిన మరో న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌సింగ్ అత్యాచార నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ, బాధితురాలు సమస్యను కోరి తెచ్చుకుందని, ఆమెకు కూడా ఇందులో బాధ్యత వుందని వ్యాఖ్యానించారు.

ఎందుకీ వ్యాఖ్యలు?

"ఈ హైకోర్టులో ఏం జరుగుతోంది? ఇదే హైకోర్టుకు చెందిన మరో న్యాయమూర్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు?.. సున్నితమైన ఇలాంటి కేసుల్లో ఎవరైనా చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంటుంది." అని జస్టిస్ బిఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. మార్చి 17న జస్టిస్ మిశ్రా జారీ చేసిన ఉత్తర్వులను కోర్టు సుమోటో కేసుగా పరిగణనలోకి తీసుకుని, విచారణ జరిపింది. "న్యాయం జరగడమే కాదు, అది జరిగేలా చూడాలి. ఇలాంటి వ్యాఖ్యలు చూసి సామాన్య మానవుడు ఏం ఆలోచిస్తాడు?" అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రశ్నించారు. సుమోటో కేసులో ఆయన వాదనలు వినిపించారు. సంబంధిత పక్షాల మధ్య వాదనలు అసంపూర్తిగా వున్నాయని పేర్కొంటూ అనంతరం బెంచ్ ఈ కేసు విచారణను వాయిదా వేసింది. జస్టిస్ మిశ్రా మాట్లాడుతూ, మైనరు బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు, ఆమె పైజామాను ఊడదీసినందుకు లైంగిక వేధింపుల్లో తక్కువ నేరం కింద ఆ ఇద్దరు నిందితులపై అభియోగం మోపవచ్చని మార్చి 17న అన్నారు. బాధితురాలిని తమ బైక్‌పై ఎక్కించుకున్న ఆ ఇద్దరు యువకులు ఆమె వక్షోజాలను అదుముతూ, పైజామాను కిందకు లాగుతూ కల్వర్టు కిందకు లాక్కుని వెళ్లేందుకు ప్రయత్నించారని ప్రాసిక్యూషన్ తన వాదన వినిపించింది. ఈలోగా దారినపోయే వారు చూడడంతో వారు అక్కడ నుండి పారిపోయారు.

"ఆ చర్యను పరిశీలించినట్టైతే, నిందితులు చాలా స్పష్టమైన ఉద్దేశంతోనే పాల్పడినట్లు స్పష్టమవుతోంది. అత్యాచార యత్నాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలోనే వారు వున్నట్లు తెలుస్తోంది." అని బాధితురాలి తల్లి, ఎన్‌జిఓ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ కలిసి దాఖలు చేసిన పిటిషన్ పేర్కొంది. పైగా నిందితుడు తనకు తానుగా ఆ నేరాన్ని చేయకుండా ఆగలేదని, దారినపోయేవారు చూసి జోక్యం చేసుకోవడంతో ఆ ప్రదేశం మిగతా 7లో

ఐక్యరాజ్య సమితితో వ్యవసాయశాఖ ఎంఒయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయశాఖ, ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార పథకం సంస్థలో ఎంఒయును కుదుర్చుకుందని వ్యవసాయశాఖ పేర్కొంది. వాతావరణ మార్పులు, వాటిని తట్టుకునే వివిధ అంశాలపై కీలక అవగాహన ఒప్పందంపై వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ సచివాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంఒయులపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వల్ల సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, ఈ పథకంలో అమలు పరిచే విధానాల వల్ల సన్న, చిన్నకారు, మహిళా రైతులు వాతావరణ పరిస్థితులను తట్టుకుని సుస్థిర వ్యవసాయం సాధించే దిశగా బలోపేతం చేయడానికి దోహద పడుతుందని వ్యవసాయశాఖ వెల్లడించింది.

ఈ పథకాన్ని దేశంలో మన రాష్ట్రంతోపాటు ఒడిశా, తమిళనాడులో అమలు చేస్తున్నారని, ఐదేళ్ల పాటు అమలులో ఉంటుందని తెలిపింది. రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యాన తొలుత వైఎస్ఆర్ కడప జిల్లాలో అమలు చేయనున్నట్లు పేర్కొంది.

రాష్ట్ర స్వయంప్రతిపత్తి బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ

- రెండేళ్లలో తుది నివేదిక
- అసెంబ్లీలో తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రకటన

చెన్నై : కేంద్ర, రాష్ట్ర సంబంధాలకు సంబంధించి రాజ్యాంగ నిబంధనలను, చట్టాలు, విధానాలను సమీక్షించేందుకు, రాష్ట్ర స్వయం ప్రతిపత్తిని, సమాఖ్యవాదాన్ని బలోపేతం చేసేందుకు తగు చర్యలు సిఫార్సు చేయడానికి ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. మంగళవారం ఆయన రాష్ట్ర అసెంబ్లీలో ఈ మేరకు ప్రకటన చేశారు. అసెంబ్లీలో 110వ నిబంధన కింద స్టాలిన్ ప్రకటన చేస్తూ... సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్, ఈ ఉన్నత స్థాయి కమిటీకి నాయకత్వం వహిస్తారని తెలిపారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కె.అశోక్‌వర్ధన్‌శెట్టి, రాష్ట్ర ప్రణాళికా కమిషన్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం.నాగనాథన్ కమిటీలో సభ్యులుగా వుంటారు. ఈ కమిటీ 2026 జనవరి నాటికి తాత్కాలిక నివేదికను అందజేస్తుందని, రెండేళ్లలోగా తుది నివేదికను అందజేస్తుందని భావిస్తున్నారు.

కమిటీ విధులు...

కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంబంధాలకు సంబంధించి రాజ్యాంగంలోని నిబంధనలు, చట్టాలు, విధానాలను సమీక్షించడం, రాష్ట్ర జాబితా నుండి ఉమ్మడి జాబితాకు తరలిపోయిన అంశాలను పునరుద్ధరించడానికి గల మార్గాలను సిఫార్సు చేయడం, పాలనాపరమైన సవాళ్లను అధిగమించ డానికి రాష్ట్రాలకు చర్యలు ప్రతిపాదించడం, దేశ ఐక్యత, సమగ్రతల విషయంలో రాజీ పడకుండా రాష్ట్రాలకు గరిష్టంగా స్వయం ప్రతిపత్తిని ఇచ్చేందుకు హామీ కల్పిస్తూ సంస్కరణలు మిగతా 7లో

సంపాదకీయం

పాఠాలు నేర్వమా...?

అనకాపల్లి జిల్లా కైలాసపట్నం శివార్లలోని బాణసంచా పరిశ్రమలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడం దిగ్భ్రాంతికరం. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్ర గాయాలపాలైనారు. మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడం, గాయపడిన వారు పూర్తిగా కోలుకునేంత వరకు ఉచితంగా ఉన్నతస్థాయి వైద్యసేవలు అందించడంతో పాటు, నష్టపరిహారం, ఇతరత్రా ఆర్థిక సాయాన్ని అందించడం ప్రభుత్వాల కనీస, తక్షణ బాధ్యత. భవిష్యత్తులో ఇటువంటి ఘోరాలు జరగకుండా చూడటం కూడా ప్రభుత్వాల కర్తవ్యం. ఈ దిశలో అవసరమైన చట్టాలను, నిబంధనలను రూపొందించి, క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం వాటిని అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత నూటికి నూరుశాతం పాలకులదే! అయితే, ఆ దిశలో క్షేత్రస్థాయిలో కృషి జరుగుతోందా? గతంలో జరిగిన దుర్ఘటనల నుండి పాఠాలు నేరుస్తున్నామా అన్నదే అసలు ప్రశ్న! ఇటీవల కాలంలో ప్రతి సందర్భానికీ బాణసంచా కాల్చడమన్నది అలవాటుగా మారుతోంది. దానికి తగ్గట్టే బాణసంచా తయారీ పరిశ్రమ విస్తరణ కూడా పెరుగుతోంది. తాజాగా ప్రమాదం జరిగిన కైలాసపట్నం ప్రాంతం ఆంధ్రప్రదేశ్ శివకాశిగా స్థానికంగా ప్రసిద్ధి! మరి, ఆ స్థాయిలో నిఘా ఉంటోందా? ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రతలైనా ఉంటున్నాయా? యంత్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? మందుగుండు సామాగ్రిని గ్రైండింగ్ చేస్తున్న సమయంలో 'స్పార్క్' రావడంతో ఈ ఘోరం జరిగిందని చెబుతున్నారు. బాణాసంచా తయారీ కేంద్రంలో నిప్పురవ్వలు చెలరేగడమేమిటి? అసలా పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఈ తరహా దుస్థితి ప్రమాదం జరిగిన యూనిట్‌లో మాత్రమే ఉందా? మిగిలిన యూనిట్లు కూడా ప్రమాద కూపాలేనా? అసలు రాష్ట్రంలో ఎన్ని బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి? ఎందరు కార్మికులు పనిచేస్తున్నారు? వారి భద్రత కోసం చేపడుతున్న, చేపట్టాల్సిన చర్యలేమిటి? 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మోడ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై కూడా దృష్టి సారించాల్సి ఉంది.

ఇటీవల కాలంలో వివిధ రకాల పరిశ్రమలు, గోడౌన్లు, చివరకు ఆస్పత్రుల్లో కూడా ఘోర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందారు. మరో 21మందిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అతికష్టంమీద కాపాడగలిగాయి. సెల్లార్లో అక్రమంగా రసాయనాలు నిల్వచేయడమే కారణమని అధికారులు అప్పట్లో తేల్చారు. అయితే, తీసుకున్న చర్యలు నామమాత్రమే! 2023లో బెంగళూరు నగరం, పరిసర ప్రాంతాల్లోనే 7వేలకు పైగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతకు ముందుటి సంవత్సరంతో పోలిస్తే 15శాతానికన్నా అధికంగా ప్రమాదాలు జరిగినట్లు తేల్చారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 2023లో 16,500 అగ్నిప్రమాదాలు జరగగా 82 మంది ప్రాణాలు కోల్పోయారు. ముంబాయి, చెన్నై నగరాల్లో కూడా అత్యధిక ప్రమాదాలే చోటుచేసుకున్నాయి. వీటిలో జనావాస ప్రాంతాల్లో నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లే కారణమని అగ్నిమాపకశాఖ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో పేర్కొన్నారు. పెరుగుతున్న నగరీకరణతో పాటు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదారవాద ఆర్థికవిధానాలు పేదల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయనడానికి ఆ నివేదికలే సాక్ష్యం.

గత ఏడాది ఆగస్టు 22వ తేదీన పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకున్న ఎసెన్షియా అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ ప్రాంతాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే 2019వ సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల కాలంలో 119 పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయని, 120 మంది చనిపోయారని చెప్పారు. కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తీరాలని ఆ సందర్భంగా యాజమాన్యాలను ఆయన ఆదేశించారు. అయితే, ఆ దిశలో పురోగతి శూన్యం! స్వయంగా ముఖ్యమంత్రి అట్టహాసంగా విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047లోగానీ, దానికి అనుబంధంగా విడుదల చేసిన వివిధ పాలసీల్లోగాని కార్మికుల భద్రత, సంక్షేమం గురించి ఒక్క ముక్క కూడా లేకపోవడం బాబు ప్రభుత్వం గత ప్రమాదాల నుండి పాఠాలు నేర్వలేదనడానికి నిదర్శనం.

మహనీయుల మాట

నువ్వు మనస్ఫూర్తిగా నవ్వాలంటే ముందు నీ బాధతో నువ్వు ఆడుకోవాలి.
- చార్లీ చాప్లిన్

భారతీయ రైతును రక్షించేదెవరు?

వ్యాఖ్య

> "...గత రెండున్నర దశాబ్దాలుగా, ఆత్మహత్యల వార్తల్లో రైతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దాదాపు 3.5 లక్షల మంది ఆహార ఉత్పత్తిలో అత్యంత కీలకమైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది రైతు, రైతు కూలీలు వ్యవసాయం వదిలేసే దశకు చేరారు. ఈ ప్రభావం వల్ల భారత ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణల వలయం నుండి బయటపడి మానవతతో కూడిన అభివృద్ధి పథకాల్ని చేపడతామని, 2004లో స్పష్టంగా ప్రకటించి పాలన మొదలెట్టింది. ఆ క్రమంలో జాతీయ వ్యవసాయ కమిషన్ వేసి నన్ను దానికి చైర్మన్ చేసి, వెంటనే తగిన పరిష్కార సిఫార్సులు చెయ్యమన్నారు. అయితే మిత్రులు సాయినాథ్, దేవేంద్ర శర్మ, సునీతా నారాయణ్, సుమన్ సహాయ్, సతీష్, రామాంజనేయులు వంటి అనేక మందితో చర్చించి అది వ్యవసాయ కమిషన్ కాదు రైతు కమిషన్" అని నిర్ధారించి ప్రభుత్వానికి సమగ్రంగా (6) నివేదికల ద్వారా 2007 నాటికి ముందుంచాము. ప్రభుత్వం దాన్ని పార్లమెంటులో చర్చించి సహేతుకమైన సిఫార్సుల్ని అమలు చేస్తారని ఆశించాను. తద్వారా వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని బతుకుతున్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు రక్షించబడతానని ఎదురు చూస్తూ వచ్చాం. కాని ఇప్పటి వరకు వాటి అమలు విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కారణం అర్థమౌతూనే ఉంది. ప్రభుత్వం దృష్టిలో, ఆహార-వ్యాపార వర్గం అత్యంత కీలకం..."



ప్రొ.ఎన్. వేణుగోపాలరావు

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు-విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా-రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది.

అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న-చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణామాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి.

ఈ పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం 2012లో గుంటూరు జిల్లాలో మొదలెట్టారు. ముఖ్యంగా పంట విత్తనాలపై హక్కు రైతుకు వుండాలని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు వైపు మరలే విధంగా పరిశోధనా రంగం, విస్తరణ శాఖలు పని చేయాలని ఉద్యమాన్ని మొదలెట్టారు. ప్రాంతీయంగా గుంటూరు ప్రకాశం, కృష్ణా, ఖమ్మం జిల్లాల పత్తి రైతుల్ని పరస్పర సహకార సహాయ సంఘాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. వారికి సహకారంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం 'లాం', శాస్త్రవేత్తలు, గుంటూరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రైతు శిక్షణలు జరిపారు. దాన్ని 'రైతు రక్షణ వేదిక'గా నడిపారు. అయినా ఆ ప్రయత్నం ఇంకా ప్రారంభ స్థాయిని దాటలేదు. దానికి ముఖ్య కారణం స్థానిక విత్తన వ్యవసాయ రసాయన కంపెనీల ప్రచార హోరు, తాత్కాలిక ఫలితాలిచ్చే ఉపకరణాల జోరు. రైతు రక్షణ వేదిక సభ్యులు కొందరు ప్రభుత్వ సహకారంతో, దాతృత్వ పెట్టుబడిదారుల దన్నుతో నడపబడే ప్రకృతి వ్యవసాయం, వరవడిలో పడ్డారు. అయినా ఆంధ్రప్రదేశ్ నిరంతరం వ్యవసాయ సంక్షోభ రాష్ట్రంగానే గుర్తించబడుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఆగలేదు. వ్యవసాయ రసాయనాల వాడుక పరంగా రాష్ట్రం మొదటి వరసలోనే ఉంది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సంక్షోభ కమిటీల సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రొ.స్వామినాథన్ నేతృత్వాన అధ్యయన కమిటీని వేసింది. ఆ కమిటీ సూచించిన అంశాన్ని గత యు.పి.ఎ ప్రభుత్వంగాని, ఇప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. దానికి స్పందించిన ప్రొ.స్వామినాథన్ తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరిచారు.

"భారతదేశం ఇరవయ్యవ శతాబ్దం చివరి దశలో ఆహార కొరత నుండి బయటపడ్డదని చెప్పుకొచ్చాం. కాని 21వ శతాబ్దంలో మళ్లీ మనల్ని ఆహార భద్రతలో ఉంచగలిగేదెవరు? అనే అనుమానం వస్తున్నది. గత రెండున్నర దశాబ్దాలుగా, ఆత్మహత్యల వార్తల్లో రైతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దాదాపు 3.5 లక్షల మంది ఆహార ఉత్పత్తిలో అత్యంత కీలకమైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది రైతు, రైతు కూలీలు వ్యవసాయం వదిలేసే దశకు చేరారు. ఈ ప్రభావం వల్ల భారత ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణల వలయం నుండి బయటపడి మానవతతో కూడిన అభివృద్ధి పథకాల్ని చేపడతామని, 2004లో స్పష్టంగా ప్రకటించి పాలన మొదలెట్టింది. ఆ క్రమంలో జాతీయ వ్యవసాయ కమిషన్ వేసి నన్ను దానికి చైర్మన్ చేసి, వెంటనే తగిన పరిష్కార సిఫార్సులు చెయ్యమన్నారు. అయితే మిత్రులు సాయినాథ్, దేవేంద్ర శర్మ, సునీతా నారాయణ్, సుమన్ సహాయ్, సతీష్, రామాంజనేయులు వంటి అనేక మందితో చర్చించి అది వ్యవసాయ కమిషన్ కాదు రైతు కమిషన్" అని నిర్ధారించి ప్రభుత్వానికి సమగ్రంగా (6) నివేదికల ద్వారా 2007 నాటికి ముందుంచాము. ప్రభుత్వం దాన్ని పార్లమెంటులో చర్చించి సహేతుకమైన సిఫార్సుల్ని అమలు చేస్తారని ఆశించాను. తద్వారా వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని బతుకుతున్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు రక్షించబడతానని ఎదురు చూస్తూ వచ్చాం. కాని ఇప్పటి వరకు వాటి అమలు విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కారణం అర్థమౌతూనే ఉంది. ప్రభుత్వం దృష్టిలో, ఆహార-వ్యాపార వర్గం అత్యంత కీలకం. ఈ సమస్యను దేశ ఉన్నత న్యాయస్థానం కూడా చర్చించి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం (ఎన్.డి.ఎ) వచ్చింది. ఇది ఎన్నికల ముందుగా చెప్పినట్లు 'జాతీయ రైతు కమిషన్' ముఖ్య సిఫార్సుల్ని అమలు చేయగలదేమో చూద్దాం! ప్రముఖ ఆర్థికవేత్తలైన వి.కె.రామచంద్రన్, మధురా స్వామినాధన్, వెంకటేష్ ఆత్రేయ, కిసాన్ సంఘ నాయకుడు హన్నన్ మొల్లా తోపాటు అనేక మంది ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారులు (ప్రొ.ఎం.ఎస్.స్వామినాథన్ పరిశోధనా కేంద్రం-చెన్నై, 24.6.2015) పాల్గొన్న సమావేశంలో, స్వామినాథన్ ముఖ్య వక్తగా చేసిన ప్రసంగ సారాంశమిది (నేను ఆ సమావేశంలో పాల్గొన్నాను). గత దశాబ్ద కాలంలో జరిగిదేంటో చూశాం. చెప్పేదానికి ప్రభుత్వం కట్టుబడకపోగా, ఇంకా వ్యాపార వర్గాల ప్రయోజన లక్ష్యంతో, రైతుల్ని దిగజార్చే చట్టాల్ని చేసింది. దేశ ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన సూచనలను, తీర్పును గౌరవించలేదు. పైగా రైతు సంఘాల ఉద్యమాల్ని అణచటానికి భయంకర నియంతృత్వ ధోరణిలో రైతులపై కాల్పులు జరుపుతున్నది. ఉత్తర భారతదేశ వ్యవసాయ కూలీలు నిరంతర వలసల్లో మునిగిపోయినా ప్రేక్షక పాత్ర వహించింది ప్రభుత్వం. పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రైతుల పాదయాత్రల్ని, నిరాహార దీక్షల్ని లెక్క చెయ్యకుండా, పరోక్ష సంస్కరణల ద్వారా ఆహార వ్యాపారులకు అనుకూలమైన చట్టాల్ని అమలు చేస్తున్నది. ప్రొ.స్వామినాథన్, తన జీవిత చివరి దశల్లో ప్రభుత్వాల నిరంకుశ వైఖరి గుర్తించి, తాము సాధించిన వ్యవసాయ ప్రగతి నిష్ప్రయోజనమైనదని, 'హరిత విప్లవం' తెచ్చిన మార్పులు వ్యాపారులకు రైతుల కంటే ఎక్కువ లాభం తెచ్చిందని బయటకు చెప్పుకున్నారు. స్వామినాథన్, ప్రొ.రతన్ లాల్ వంటి శాస్త్రవేత్తల వంటి వారితో చర్చించి ప్రపంచ వ్యాపిత వ్యవసాయ మార్పుల్ని క్రోడీకరించారు. వారు ప్రతిపాదించిన భూమి కేంద్ర వ్యవసాయం, ఉత్పత్తి దారుడి రక్షణనిచ్చే పంటల సాగు విధానాల విలువను గుర్తించారు. తన చివరి ఉపన్యాసంగా ప్రొ.రతన్ లాల్ (ప్రపంచ ఆహార పురస్కారం-2020 పొందిన సందర్భంగా) సూచించిన ముఖ్య అంశం, విత్తనం చుట్టూ పరిభ్రమించిన హరిత విప్లవం, భూమికి, రైతుకు, ప్రజారోగ్యానికి ఎంత నష్టం కలిగిందో వివరించారు. ఆ ప్రభావంతో తన పరిశోధనా కేంద్ర లక్ష్యాల్ని కూడా మార్పు చేయించారు.

ఈ నేపథ్యంలో, రైతు రక్షణ వేదిక ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానం ఎందుకు? ఎలా? అనే చర్చా గోష్టిని నిర్వహిస్తూ వచ్చింది. గత చర్చల్లో (2016, 2018, 2019 సంవత్సరాల్లో) ప్రత్యామ్నాయ వ్యవసాయం కోసం కృషి చేసే ప్రముఖులు, ప్రభుత్వ వ్యవసాయ కమిటీ నిపుణులైన ప్రొ.ఆర్.రాధాకృష్ణ, గుజరాత్ బంగాళదుంప విత్తన కంపెనీలపై ఉద్యమించిన ఆనందకుమార్ యాగ్నిక్, డా.కవిత కురగంటి, వివిధ వ్యవసాయ అధ్యయన కమిటీల్లో ముఖ్య సభ్యుడిగా ఉన్న ప్రొ.నరసింహారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగా దాతృత్వ పెట్టుబడిదారుల ఆర్థిక దన్నులో రైతు సాధికారత కోసం ప్రకృతి వ్యవసాయ ఉద్యమాన్ని నడిపే విజయకుమార్, అదే విధంగా ప్రభుత్వ శాఖల్లో ఆవు కేంద్ర ప్రకృతి వ్యవసాయంపై ప్రచారం చేసే ఉద్యోగులు, అధికారులు రైతు అవగాహన చర్చల్లో పాల్గొనేందుకు ఇష్టపడలేదు.

మళ్లీ 2025 ఏప్రిల్ 8వ తేదీన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రత్యామ్నాయ వ్యవసాయం ఎందుకు? ఎలా? అనే గోష్టిని రైతు రక్షణ వేదిక నిర్వహించింది. దీన్ని డా.శారదా జయలక్ష్మి దేవి, వైస్ ఛాన్సలర్ ప్రారంభించి సందేశం ఇచ్చారు. ముఖ్యంగా రైతులు, ఖర్చు తక్కువ వ్యవసాయం వైపు మరలాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా పరిశోధనాపరంగా ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతు రక్షణ వేదిక రూపొందించిన సమాచార పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొ.డి.నరసింహారెడ్డి చాలా వివరంగా వ్యవసాయ మార్పు ఎలా జరగాలో తెలియజేశారు. ముఖ్యంగా దేశంలో, కేరళ (ప్రభుత్వ సహకారం) సిక్కిం (సేంద్రియ వ్యవసాయం), ప్రపంచంలో క్యూబా (శాస్త్రీయ సేంద్రియ వ్యవసాయం) ద్వారా ఏ విధమైన దిశలో వ్యవసాయాన్ని మార్చగలిగారో వివరించారు. డా.బి.శరత్ బాబు (ఐ.సి.ఎ.ఆర్ విత్తన భద్రతా కేంద్ర నిర్దేశకుడు) విత్తన రక్షణ, ఎంత ముఖ్యమో వివరించారు. స్థానికంగా మూల విత్తనాల రక్షణ నిమిత్తం నిలయాల్ని (ప్లాంట్ జీన్ బ్యాంకులు) రూపొందించుకోవాలని సూచించారు. కార్పొరేట్ (కంపెనీల) ధోరణి, దేశ విత్తన స్వావలంబనకు, ఆహార భద్రతకు తీవ్ర నష్టకరమని పరోక్షంగా హెచ్చరించారు. ముఖ్యంగా స్త్రీలు, ఆదివాసీలు విత్తన రక్షణలో చేసుకున్న కృషిని గుర్తు చేశారు. రైతు రక్షణ వేదిక వంటి సంస్థలు చేపట్టే ప్రచారాల్ని ప్రోత్సహించుకోవాలన్నారు. రైతు రక్షణ వేదిక గౌరవ సలహాదారు కె.ఎస్.లక్ష్మణరావు తాను ఆంధ్రప్రదేశ్ శాసన మండలి (2007-2025) సభ్యుడిగా వివిధ సందర్భాల్లో రైతు రక్షణకు తగిన సూచనలను చేస్తూ వచ్చానన్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో నష్టపోతున్న కౌలు చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీల భద్రతకు తగిన చట్టాలు చెయ్యమని ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. ఈ గోష్టిలో ఆసక్తిగా పాల్గొన్న రైతు సంఘాల నాయకులు, రైతులు, శాస్త్రవేత్తలు, విస్తరణాధికారులు తమ సూచనలను వ్యక్తపరిచారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు కుటుంబ వ్యవసాయాన్ని రక్షించగల పరిశోధనలు చేయాలని కోరుకున్నారు. ప్రొ.స్వామినాథన్, ప్రొ.రాధాకృష్ణలు సూచించిన అంశాలకు ప్రాధాన్యతనివ్వాలని చెప్పారు.

ఆహార భద్రతకు కీలకమైన రైతును కాపాడుకొందాం! పెట్టుబడి తక్కువ వ్యవసాయాన్ని రూపొందించుకొందాం!! విత్తన స్వావలంబనను నిలుపుకొందాం!!!

(వ్యాసకర్త వ్యవసాయరంగ నిపుణులు, సెల్: 9490098905)

స్మార్ట్ మీటర్లతో ప్రజలకు భారం

సమస్య

యం.వి.ఆంజనేయులు



> పీక్ సమయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది రికార్డు చేసే సదుపాయం ఈ స్మార్ట్ మీటర్లలో ఉన్నది. ఇది ప్రజలకు భారం అవుతుంది.

రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించాలంటే వినియోగదారుని అనుమతి కావాలి. అయితే అందుకు భిన్నంగా కరెంటు వాళ్లమని చెప్పుకుని షాపుల వద్దకు వెళ్తున్నారు. మీటరు మారుస్తున్నామని చెప్పి ప్రస్తుతం ఉన్న మీటరును తొలగించి దాని స్థానంలో స్మార్ట్ మీటరు బిగించి వెళ్ళిపోతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించినవారు అదానీ మనుషులని, ఆ స్మార్ట్ మీటర్లు అదానీ కంపెనీకి చెందినవన్న విషయాలు వారికి తెలియదు. ఇది విద్యుత్ వినియోగదారులను మోసగించటమే.

స్మార్ట్ మీటర్లు ఎవరివి?

స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందినవేనని భ్రమింపచేయటం కోసం మీటరు పైన రక్షణగా బిగించే ప్లాస్టిక్ షీల్డ్ మీద తమ పంపిణీ సంస్థ పేరు ముద్రించుకుంటున్నారు. ఉదాహరణకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ అని, ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎస్.పి.డి.సి.ఎల్ అని ముద్రిస్తున్నారు. నిజానికి ఈ స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థకు చెందినవి కావు. అవి అదానీ కంపెనీవి. ఈ మీటర్లను విద్యుత్ పంపిణీ సంస్థలు కొనలేదు. డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి పద్ధతి కింద అదానీకి అప్పజెప్పారు. ఈ పద్ధతి కింద వారే ఈ స్మార్ట్ మీటర్లకు డిజైన్ చేస్తారు. వారే తయారు చేస్తారు. వారే పెట్టుబడి పెడతారు. మీటర్లు వారి యాజమాన్యంలోనే ఉంటాయి. వారే వాటిని పని చేయిస్తారు. చివరలో వారు పంపిణీ సంస్థలకు బదిలీ చేస్తారు. దీనిని బట్టి ఈ మీటర్ల డిజైన్ మొదలు నిర్వహణ వరకు మొత్తం అదానీ కంపెనీయే చేస్తుందని స్పష్టం అవుతుంది. స్మార్ట్ మీటర్లను గురించి సమాచార హక్కు చట్టం కింద అడిగినపుడు విద్యుత్ పంపిణీ సంస్థలు కూడా తాము స్మార్ట్ మీటర్లను కొనలేదని ధృవీకరించాయి. అందువలన స్మార్ట్ మీటర్లు అనేవి విద్యుత్ పంపిణీ సంస్థల ఆస్తి కాదు. ఎవరు పెట్టుబడి పెట్టి తయారు చేసి నిర్వహిస్తారో వారి ఆస్తి. ఇప్పుడు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు అదానీ ఆస్తి. కనుక షీల్డ్ మీద తమ ఆస్తి అని ముద్రించటం వినియోగదారులను మభ్యపెట్టటం కోసమే.

పని చేస్తున్న మీటర్లు తొలగించడం ఎందుకు?

పని చేస్తున్న మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగిస్తున్నారు? ఇది ప్రతి వినియోగదారుడు వేసుకోవలసిన ప్రశ్న. భారత దేశంలో విద్యుత్ రంగంలో సంస్కరణల అనంతరం విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించారు. కాని విద్యుత్ పంపిణీలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించలేదు. మోడీ సర్కారు వచ్చిన తర్వాత విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా ప్రైవేటీకరించటానికి నిర్ణయించింది. దీనికి అనుగుణంగా "విద్యుత్ సవరణ చట్టం 2022" పేరుతో ఒక బిల్లును 2022 ఆగస్టు 8న పార్లమెంటులో ప్రవేశ పెట్టి అదే రోజున స్టాండింగ్ కమిటీకి పంపించారు. అప్పటి నుండి ఆ బిల్లు స్టాండింగ్ కమిటీ వద్దనే ఉన్నది.

ప్రధానమైన మూడు సవరణలు

మొదటి సవరణ ప్రకారం ఒకే ప్రదేశంలో అనేకమంది పంపిణీదారులకు లైసెన్సులు ఇస్తారు. ఇప్పటివరకు మనకు విద్యుత్ పంపిణీ చేస్తున్న ఎ.పి.సి.పి.డి.సి.యల్, ఎ.పి.ఎస్.పి.డి.సి.యల్, ఎ.పి.ఇ.పి.డి.సియల్ పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు. ప్రైవేటు సంస్థలు లేవు. ఈ చట్ట సవరణ జరిగితే ఈ ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థలతోబాటుగా ప్రైవేటు సంస్థలు కూడా లైసెన్సులు పొంది విద్యుత్ పంపిణీ చేస్తాయి. మరో సవరణ ప్రకారం లైసెన్సు పొందిన వారందరూ లైన్లు వేయకుండా, ముందుగా ఎవరిలైన్లు ఉంటాయో వారు, తర్వాత లైసెన్సులు పొందిన వారిని కూడా ఆ లైన్లను వాడుకోనివ్వాలి. ఇక్కడ ముందుగా లైన్లు వేసుకున్నది ప్రభుత్వ రంగంలోని పంపిణీ సంస్థలు. ఇవి ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసినవి, ఇప్పుడు వీటిని లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా పంచి ఇవ్వాలి. దీనివలన ప్రైవేటు సంస్థలకు వేరే లైన్ల కోసం పెట్టుబడి పెట్టనవసరంలేదు. ముందుగా ఏ పంపిణీ సంస్థ అయితే విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఉంటుందో ఆ ఒప్పందాలను తరువాత లైసెన్సులను పొందిన వారికి కూడా భాగం పంచి ఇవ్వాలన్నది ఇంకొక సవరణ. సహజంగానే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు ముందుగా ఒప్పందం చేసుకుని ఉంటాయి. వాటిని తరువాత లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా ఇవ్వాలి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటం కోసమే "విద్యుత్ సవరణ చట్టం 2022" తీసుకొస్తున్నారని స్పష్టం అవుతున్నది. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ప్రాథమిక చర్యగా ఈ స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టారు.

వినియోగదారులకు నష్టం

పీక్ సమయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది రికార్డు చేసే సదుపాయం ఈ స్మార్ట్ మీటర్లలో ఉన్నది. ఇది ప్రజలకు భారం అవుతుంది. - పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లు చెల్లించడానికి, చెల్లించకపోతే పెనాల్టీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ఈ గడువు వరకు వినియోగదారునికి విద్యుత్ సరఫరా గ్యారెంటీ ఉంటుంది. ఇవి ప్రీ పెయిడ్ మీటర్లు. ప్రీ పెయిడ్ విధానంలో అది ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. - పరిశ్రమలు, వ్యాపార సంస్థలు లక్షలలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తుంటాయి. వాడుకున్న తరువాత చెల్లించే బిల్లు నిర్దిష్టంగా ఉంటుంది. అదే మొత్తాన్ని ముందుగా ఊహించి చెల్లించాలంటే పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు వర్కింగ్ కేపిటల్ పెరుగుతుంది. - వర్కింగ్ కేపిటల్ భారాన్ని విద్యుత్ జనరేషన్ కంపెనీలు, డిస్కంల మీద నుండి వినియోగదారుని మీదకు నెట్టివేయబోతున్నారు. దీనివలన కొన్ని పరిశ్రమలు మూతబడతాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుంది. -వాడుకున్న తరువాత పేపరు మీద బిల్లు ఇస్తే ఎంత వాడామో, ఏ రేటు చెల్లిస్తున్నామో నిర్దిష్టంగా ఉంది. ప్రీ పెయిడ్ అయితే యూనిట్‌కు ఎంత వసూలు చేస్తున్నారో వినియోగదారునికి తెలియదు. -స్మార్ట్ మీటరు ఖరీదును, దానికి అనుబంధంగా వాడే పరికరాల ఖర్చును వినియోగదారుడే భరించాలి. -సేవలు పొందిన తరువాత వినియోగదారుల నుండి చార్జీలు వసూలు చేసే విధానం నుండి, వినియోగదారుడు ముందుగానే చెల్లించి సేవలు పొందే విధానంలోనికి మార్పు చేసే ప్రక్రియే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన. ఈ విధానం వలన అల్పాదాయ వర్గాలకు చెందిన వినియోగదారులను విద్యుత్ సరఫరాకు దూరం చేసే పరిస్థితికి దారితీసే అవకాశం ఉంది. ఈ స్మార్ట్ మీటర్లు అన్ని విధాలా నష్టం. అందువలన వీటిని వ్యతిరేకించాలి.

/వ్యాసకర్త విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక కన్వీనర్, విజయవాడ/

జనవాక్యం

హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులా!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనం చేస్తామని విద్యా శాఖ పేర్కొన్నది. 117 రద్దు చేసి హై స్కూళ్ళలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపించమని విజ్ఞప్తి చేస్తుంటే...1,2 తరగతులను కూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు? 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వం విలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయ్యింది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హైస్కూళ్ళలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోకి 3,4,5 తరగతులను వెనక్కి పంపాలి. 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ఉంచాలి. 1,2 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి.

- వాసిలి సురేష్,
నెల్లూరు జిల్లా.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

చిట్టి చేతుల్లో గొప్ప ఘనత

- గిన్నిస్ రికార్డుతో మహిమాన్విత్ కీర్తి

ప్రజాశక్తి - చిలమత్తూరు

సత్యసాయి జిల్లా చిలమత్తూరు విద్యార్థి మహిమాన్వితకు అరుదైన గౌరవం దక్కింది. చిలమత్తూరు మండలంలోని శ్రీ సాయి యేసు హైస్కూల్‌కు చెందిన 2వ తరగతి విద్యార్థి ఎం. మహిమాన్విత్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్నారు. డిసెంబర్ 1న విజయవాడలో హాలెల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1046 మంది ఒకే సమయంలో సంగీత పరికరాలను కీబోర్డ్ వాయించి గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. మహిమాన్విత్ తన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎం. ముత్యాలప్పతో కలిసి పాల్గొన్నారు. ఈ ఘనతపై మహిమాన్విత్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన వీడియోకు విశేష ఆదరణ లభించింది. ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో హాలెల్ సంగీత పాఠశాల స్థాపకుడు అగస్టిన్ దండింగి చేతుల మీదుగా గిన్నిస్ సర్టిఫికెటను మహిమాన్విత్ తన తండ్రితో పాటు అందుకున్నారు. విద్యార్థి ఈఘనత సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఎల్. భాస్కర్, అధ్యక్షురాలు ఎల్. రాధ, తల్లి మెర్సీ రాణి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

Canara Bank A Government of India Undertaking | సిండికేట్ Syndicate
ఏ.ఎస్.రావు నగర్ బ్రాంచి, రికవరీ సెక్షన్, రీజినల్ ఆఫీసు, హైదరాబాద్ సౌత్, ఫోన్: 040-23208655/8332940061.

Ref: HYD/ASRNGR/13432/APR-2025 తేది: 08.04.2025

విడిపించుకోవలసిందిగా ప్రకటన

టు, మెసర్స్ లార్వెన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.: 1-12-3, ఎల్ఐజి ఎ3, నాల్గవ అంతస్తు, ఏ.ఎస్.రావునగర్, హైదరాబాద్-500062. **శ్రీ కె. శ్రీనివాస మూర్తి చట్టబద్ద వారసులు శ్రీ కె. లక్ష్మి నరసింహామూర్తి (తాకట్టుదారు, డైరెక్టర్ & హామీదారు)** 8-8/8/6, విజయనగర్ కాలనీ, మోర్ మార్కెట్ లేన్ ఎదురుగా, దమ్మాయిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500083. **శ్రీ పికె వెంకట నరసింహాచార్యులు (డైరెక్టర్ & హామీదారు) తండ్రి పికె తిరువెంగళచార్యులు,** డోర్ నం.1-3-183/40/10, ఎస్‌బిఐ కాలనీ, బాకారం దగ్గర, గాంధీనగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500080.

డియర్ సర్/ మేడం,

విషయం: ది సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుట కొరకు ప్రకటన.

అమ్మకపు ప్రకటన ప్రచురించు తేదీకి ముందు, సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, తాకట్టుదారుకు 30 రోజుల విడి ప్రకటన ఇచ్చుట ద్వారా, తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు హైదరాబాద్ న్యాపరిధిలోని గౌరవ హైకోర్టు వారిచేత ఇవ్వబడిన ప్రి పొజిషన్‌తో అనుసరించి ఈ నోటీసు జారీచేయబడినది.

ఆ విధంగా మీరు, దిగువ కెనరా బ్యాంక్, ఏ.ఎస్.రావు నగర్ బ్రాంచి, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి, **తేది: 28.05.2019 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, **01.05.2019** నుండి పూర్తిగా చెల్లించు తేదీ వరకు వడ్డీ మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు **రూ. 45,80,452.35 పై.లు (రూపాయలు నలభై ఐదు లక్షల ఎనభై వేల నాలుగు వందల యాభై రెండు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే)** ల మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా డిమాండ్ చేయబడినది.

పై సదరు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలం చెందియున్నందున, చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి, తేది **22.08.2019 నాటి** స్వాధీనతా ప్రకటన లో వివరించిన సెక్యూర్డ్ అసెట్స్‌ను **లాంఛనప్రాయంగా / భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.** మరియు చట్టం యొక్క నియమాలలో **28.08.2019** నాటి **ఆంధ్రప్రభ (తెలుగు) & ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)** దినపత్రికల్లో **స్వాధీనతా ప్రకటన** ప్రచురించబడినది. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా **08.04.2025** నుండి పూర్తి రియలైజేషన్ వరకు వడ్డీ & ఖర్చులు మరియు వ్యయాలు మొ॥వాటితో బకాయి మొత్తాలు **రూ. 78,40,340.52 పై.లు (రూపాయలు డెబ్బై ఎనిమిది లక్షల నలభై వేల మూడు వందల నలభై మరియు యాభై రెండు పైసలు మాత్రమే)**లను తిరిగిచెల్లించుటకు ఇందుమూలంగా మీకు ఈ చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. మరియు బ్యాంకుచేత స్వాధీనంచేసుకోబడిన ఏదైతే ఆస్తిని విడిపించుకోగలరు, విఫలం చెందిన ఏదైతే, దిగువ పేర్కొన్న విధానాల్లో ఒక విధానంను సూచిస్తూ దినపత్రికల్లో అమ్మకం ప్రకటన ప్రచురించబడుతుంది.

(ఎ) స్వభావ సెక్యూర్డ్ అసెట్స్ తో లావాదేవీలు జరుపు వ్యక్తులు లేదా ఆస్తులు కొనుటలో ఆసక్తిగలవారి నుండి కొటేషన్‌లు పొందుట ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా; లేదా (సి) ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ ద్వారా.

సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) ప్రకారం, దినపత్రికల్లో అమ్మకపు ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయమునైనా మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకోవచ్చును, విఫలంచెందిన ఏదైతే, సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొను హక్కులు మీరు కలిగియుండరు.

ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, 1వ లైన్, నెహ్రూ నగర్, గతంలో కొత్తపేట పాత వార్డు నం.5, కొత్త వార్డు నం.12, ప్రస్తుత వార్డు నం.21, బ్లాక్ నం.1, టౌన్ సర్వే నం.24, ఎస్‌వి రంగారావు విగ్రహం దగ్గర, సైటు విస్తీర్ణం 102.7చ.గ.లు లేదా 85.813 చ.మీ.లు మరియు దేనిలోనైతే ఆర్‌సిసి ఇంటి నం. 8-10-210. (ఆస్తి యజమాని: కీ॥శే॥ శ్రీ కె. లక్ష్మీనర్సింహా మూర్తి).
సరిహద్దులు: సేల్ డీడ్ (6815/1996) ప్రకారం: ఉత్తరం: 1వ లైన్ నెహ్రూనగర్ మెయిన్ రోడ్-33అ.లు, **దక్షిణం:** వల్లపు గురువయ్య యొక్క టైల్డ్ ఇంటి ఫౌండేషన్ వాల్-32అ.లు, **ఉత్తరం:** అతోట శ్రీరామ్ మూర్తి ఇంటి గోడ-29అ.లు; **పడమర:** ఉమ్మడి నడవ సైటు-28.6అ.లు;
వాస్తవం ప్రకారం: ఉత్తరం: 1వ లైన్ నెహ్రూనగర్ మెయిన్ రోడ్, **దక్షిణం:** వల్లపు గురువయ్య యొక్క టైల్డ్ ఇంటి ఫౌండేషన్ వాల్-32అ.లు, **తూర్పు:** అతోట శ్రీరామ్ మూర్తి ఆస్తి; **పడమర:** ఉమ్మడి బాట.
బ్యాంకుకు అందుబాటులోగల ఏవేని ఇతర అధికారాలతో పక్షపాతం లేకుండా, సదరు చట్టం లేదా ఏవేని ఇతర చట్టం క్రింద ఈ నోటీసు జారీచేయబడినది.

తేది: 08.04.2025, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు:
(1). M/s. సయినార్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కలగర శ్రీదేవి మరియు డైరెక్టర్ శ్రీ సూర వెంకట శ్రీనివాసరావు, **నమోదిత చిరునామా/ఆఫీస్ చిరునామా:** ఫ్లాట్ నెం - 110, మొదటి అంతస్తు, వెస్ట్ వింగ్, యస్‌వియస్‌యస్ నివాస్, సిజెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500038. **ఫ్యాక్టరీ చిరునామా:** ప్లాట్ నెం-59ఇ, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, పరవాడ, విశాఖపట్నం-531021. **(2).** శ్రీమతి కలగర శ్రీదేవి (మేనేజింగ్ డైరెక్టర్ మరియు హామీదారు), **నమోదిత చిరునామా/ఆఫీస్ చిరునామా:** ఫ్లాట్ నెం - 110, మొదటి అంతస్తు, వెస్ట్ వింగ్, యస్‌వియస్‌యస్ నివాస్, సిజెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500038. **ఫ్యాక్టరీ చిరునామా:** ప్లాట్ నెం-59ఇ, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, పరవాడ, విశాఖపట్నం-531021. **నివాస చిరునామా:** విల్లా నెం -47, గ్రీన్ సిటీ వడ్లపూడి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530046. **(3).** శ్రీ సూర వెంకట శ్రీనివాసరావు (డైరెక్టర్ మరియు హామీదారు), **నమోదిత చిరునామా/ఆఫీస్ చిరునామా:** ఫ్లాట్ నెం - 110, మొదటి అంతస్తు, వెస్ట్ వింగ్, యస్‌వియస్‌యస్ నివాస్, సిజెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500038. **ఫ్యాక్టరీ చిరునామా:** ప్లాట్ నెం-59ఇ, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, పరవాడ, విశాఖపట్నం-531021. **నివాస చిరునామా:** విల్లా నెం -47, గ్రీన్ సిటీ వడ్లపూడి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530046. **(4).** శ్రీ శివ బాల బ్రహ్మ రెడ్డి భీమవరపు కోటిరెడ్డి (డైరెక్టర్ మరియు హామీదారు), **నమోదిత చిరునామా/ఆఫీస్ చిరునామా:** ఫ్లాట్ నెం - 110, మొదటి అంతస్తు, వెస్ట్ వింగ్, యస్‌వియస్‌యస్ నివాస్, సిజెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500038. **ఫ్యాక్టరీ చిరునామా:** ప్లాట్ నెం-59ఇ, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, పరవాడ, విశాఖపట్నం-531021. **నివాస చిరునామా: తండ్రి: బిహెచ్. కోటిరెడ్డి,** డి.నెం.33-22-1/3, ఫ్లాట్ నెం.201, సాయి కార్తీక్ హైట్స్, సీతారామపురం, మైసూర్ కేఫ్ ఎదురుగా, ఏలూరు రోడ్, విజయవాడ (అర్బన్), బకింగ్‌హామ్ పేట, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520002. **(5).** శ్రీ. ప్రభాకర్ రావు గుత్తా (Addl. డైరెక్టర్), **నమోదిత చిరునామా/ఆఫీస్ చిరునామా:** ఫ్లాట్ నెం - 110, మొదటి అంతస్తు, వెస్ట్ వింగ్, యస్‌వియస్‌యస్ నివాస్, సిజెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500038. **ఫ్యాక్టరీ చిరునామా:** ప్లాట్ నెం-59ఇ, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, పరవాడ, విశాఖపట్నం-531021. **నివాస చిరునామా: తండ్రి: లేటు గుత్తా వెంకట రత్నం,** ఫ్లాట్ నెం - 137, బృందావన్ కాలనీ, నిజాంపేట్ రోడ్, JNTU దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. **(6).** శ్రీమతి అన్నియపు జ్యోత్స్న (లేటు శ్రీ హనుమంతు రాజేశ్వరరావు & శ్రీమతి. హనుమంతు ఉషారాణి యొక్క చట్టబద్ధమైన వారసురాలు) **నివాస చిరునామా:** D/o హనుమంతు రాజేశ్వరరావు & లేటు శ్రీమతి హెచ్. ఉషారాణి, 59A-8/5-7/4, మారుతి కో ఆపరేటివ్ కాలనీ, ఫన్‌టైమ్స్ రోడ్ దగ్గర, పటమట, విజయవాడ (అర్బన్), V J పాలిటెక్నిక్, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008. **(7).** శ్రీమతి హనుమంతు స్వప్న (లేటు శ్రీ హనుమంతు రాజేశ్వరరావు & శ్రీమతి. హనుమంతు ఉషారాణి యొక్క చట్టబద్ధమైన వారసురాలు) **నివాస చిరునామా:** D/o హనుమంతు రాజేశ్వరరావు & లేటు శ్రీమతి హెచ్. ఉషారాణి, 59A-8/5-7/4, మారుతి కో ఆపరేటివ్ కాలనీ, ఫన్‌టైమ్స్ రోడ్ దగ్గర, పటమట, విజయవాడ (అర్బన్), V J పాలిటెక్నిక్, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.

డియర్ సార్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు,2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి వసూలు కొరకు M/s. సయినార్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, 1. శ్రీమతి కలగర శ్రీదేవి, 2. శ్రీ సూర వెంకట శ్రీనివాసరావు (లేటు శ్రీ హనుమంతు రాజేశ్వరరావు మరియు లేటు శ్రీమతి హనుమంతు ఉషారాణి యొక్క చట్టబద్ధమైన వారసుడు), 3. శ్రీమతి అన్నియపు జ్యోత్స్న (లేటు శ్రీ హనుమంతు రాజేశ్వరరావు మరియు లేటు శ్రీమతి హనుమంతు ఉషారాణి యొక్క కుమార్తె), 4. శ్రీమతి హనుమంతు స్వప్న (లేటు శ్రీ హనుమంతు రాజేశ్వరరావు మరియు లేటు శ్రీమతి హనుమంతు ఉషారాణి యొక్క కుమార్తె) కు చెందిన ఆస్తులు అమ్మకం.

బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** UMFB **గాజువాక బ్రాంచ్, విశాఖపట్నం** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది **04.10.2023**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 6/8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు స్వాధీన పరుచుకున్నారు. క్రమ సంఖ్య 1 లో పేర్కొన్న [illegible]

షెడ్యూలు ఆస్తుల వివరాలు

[illegible]

తేది: 11.04.2025, స్థలం: విశాఖపట్నం [illegible] సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

110 మందికి కందుకూరి పురస్కారాలు

- రాష్ట్రస్థాయి అవార్డుకు ముగ్గురు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకొని తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 26 జిల్లాలకు గాను జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభగల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను కందుకూరి విశిష్ట పురస్కారాలకు ఎంపిక చేసింది. అవార్డులను బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాయంత్రం ఆరు గంటలకు జరిగే సభలో ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏపి స్టేట్ ఫిల్మ్ టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. రాష్ట్రస్థాయి పురస్కారాలు ఆరాధ్యుల వెంకటేశ్వరరావు (తెనాలి), డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు (చిలకలూరిపేట), డాక్టర్ గుర్రాల రవికృష్ణ (నంద్యాల) ఎంపికయ్యారు. ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నారు. జిల్లాస్థాయిలో కందుకూరి విశిష్ట సేవా పురస్కారానికి ఎంపికైన 107 మందికి రూ.10 వేలు చొప్పున నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నారు. ఈ పురస్కారాలను ఎంపిక చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం నాటక రంగ ప్రముఖులతో ఎంపిక కమిటీని నియమించింది. ఈ కమిటీకి సినీ రచయిత సాయిమాధవ్ బుర్రా చైర్మన్‌గానూ, గుమ్మడి గోపాలకృష్ణ, పాటిబండ్ల ఆనందరావు, చిక్కాల బాలాజీ, కెకెఎల్ స్వామి, పి బాలాజీనాయక్, దాసరి చలపతిరావు (గంగోత్రిసాయి), జి పద్మజ, బుద్దల వెంకటరామారావు సభ్యులుగా నియమితులయ్యారు. ఎపి ఎఫ్‌టిడిసి మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా సమన్వయకర్తగా కమిటీ సమావేశమై ఈ పురస్కార గ్రహీతలను ఎంపిక చేసి ఆ నివేదికను మంత్రి దుర్గేష్‌కు అందజేసింది.

పారదర్శకంగా ఎంపిక : మంత్రి దుర్గేష్

నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారంతోపాటు రూ.లక్ష నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ.10 వేల నగదును అందజేయనున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వివరించారు.

జిల్లాల వారీగా మంజూరు చేసిన ఉపాధ్యాయ పోస్టుల వివరాలు

జిల్లాలు	మంజూరైన ఎస్జీటీ పోస్టులు	అవసరమైన స్కూల్ అసిస్టెంట్ పోస్టులు	ఇప్పటికే మంజూరు చేసిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులు	కొత్తగా మంజూరైన స్కూల్ అసిస్టెంట్ పోస్టులు
అనంతపురం	101	178	78	100
చిత్తూరు	117	164	82	82
తూర్పు గోదావరి	127	226	75	151
గుంటూరు	151	170	72	98
వైఎస్ఆర్ కడప	57	115	66	49
కృష్ణా	71	154	65	89
కర్నూలు	110	199	69	130
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు	63	105	61	44
ప్రకాశం	74	121	71	50
శ్రీకాకుళం	71	162	53	109
విశాఖపట్నం	59	110	58	52
విజయనగరం	45	115	49	66
వెస్ట్ గోదావరి	90	166	61	105
మొత్తం	1136	1984	860	1124

విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోనన్న ఆందోళనతో నిత్యం మదన పడుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో చోటు చేసుకున్న ఈఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు... గొట్లూరు గ్రామానికి చెందిన వైష్ణవి పట్టణంలోని మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతోంది. పరీక్షల అనంతరం ఇంటికి వచ్చిన వైష్ణవి పరీక్షలు బాగా రాయలేదని, ఫెయిల్ అవుతానేమో అని నిత్యం తన తల్లిదండ్రులతో బాధపడుతూ ఉండేది. దీంతో ఆమె తల్లిదండ్రులు వైష్ణవికి ధైర్యం చెబుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం తండ్రి ఓ పనిమీద బయటకు వెళ్లగా, తల్లి కూలి పనికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిటికీ చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ తరువాత ఇంటికి వచ్చిన తండ్రి గమనించి స్థానికుల సాయంతో వైష్ణవిని కిందకు దించి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే వైష్ణవి మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

మా బడి మాకు కావాలి

- 'పల్లమాల'కు మా పిల్లల్ని పంపించం
- కాటూరు గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి – బుచ్చిరెడ్డిపాలెం

'మా బడి మాకు కావాలి' అంటూ కాటూరు గ్రామస్తులు తిరుపతి జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఎంపియుపి స్కూలు వద్ద మంగళవారం నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు పాఠశాల వద్దకు తల్లిదండ్రులు వచ్చి నిరసన తెలిపారు. 'ప్రభుత్వం వారు పిల్లల విద్యాభివృద్ధి దృష్టిలో ఉంచుకుని కాటూరులో ఉన్న యుపి స్కూలును మోడల్ ప్రైమరీ స్కూలుగా మారుస్తున్నారని, ఇక్కడ ఉన్న 6, 7, 8 తరగతుల పిల్లలను పల్లమాల జిల్లా పరిషత్ హైస్కూల్లో కలిపారని, వారికి వెళ్లి రావడానికి బస్సు ఛార్జీలు ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని, ఇందుకు మీరు అంగీకరిస్తున్నట్లు సంతకాలు పెట్టి ఇవ్వాలి' అని తమను బలవంతం చేస్తున్నారని వాపోయారు. తల్లిదండ్రుల కమిటీ తరపున తాము తిరస్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. తమ పాఠశాలలో 115 మంది పిల్లలు ఉన్నారని, 6, 7, 8 తరగతులు చదివే పిల్లలు 50 మంది ఉన్నారన్నారు. వచ్చే సంవత్సరానికి 70 మందికి పైగా పిల్లలు 6, 7, 8 తరగతుల్లో ఉంటారన్నారు. కావున తమ పాఠశాలను హైస్కూలుగా మార్చి చేయాలని తల్లిదండ్రుల కమిటీ నిర్ణయించిందని, ప్రైమరీ పాఠశాలగా చేస్తే తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. స్కూలుకు తాళాలు వేసి ధర్నా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తమ పిల్లలు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లమాల పాఠశాలకు వెళ్లాలంటే కిలోమీటరు దూరం నడిచి వెళ్లాలి. అక్కడ బస్సు ఎక్కి పల్లమాలలో దిగి రోడ్డు దాటి హైస్కూలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. సాయంత్రం మళ్లీ పల్లమాల హైస్కూలు వద్ద బస్సు ఎక్కి కాటూరు రోడ్డు దిగి, రోడ్డు దాటి కిలోమీటర్ దూరం నడిచి ఊళ్లోకి రావాలన్నారు. ఇన్ని ఇబ్బందులు పడి తమ పిల్లలను పంపించడం ప్రమాదకరమని వాపోయారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ పల్లమాల హైస్కూలుకు తమ పిల్లల్ని పంపలేమన్నారు. అధికారులు స్పందించి తమ పాఠశాలను యుపి పాఠశాలగా ఉంచాలని, లేదా హైస్కూలుగా చేయాలని, ప్రైమరీ పాఠశాలగా చేస్తే మాత్రం సహించేది లేదన్నారు.

రూ.3 కోట్లతో 800 సిసి కెమెరాలు

- నేర పరిశోధనకు పటిష్టమైన వ్యవస్థ
- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - ఆకివీడు

రాష్ట్రంలోనేకాక దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచేలా నియోజకవర్గంలో రూ.మూడు కోట్ల ఖర్చుతో 800కుపైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు చెప్పారు. నేర పరిశోధనకు పటిష్టమైన సిసి కెమెరా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. నియోజకవర్గ పరిధిలోని దాతల సహకారంతో నిధులు సమకూర్చుతున్నామన్నారు. దాతల నుండి సాయం స్వీకరించే కార్యక్రమం మంగళవారం స్థానిక సిఐ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. మొత్తం 45 రోజుల్లో నియోజకవర్గంలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో సుమారు 70 శాతం వరకు నిర్మాణం పూర్తయి ఆగిపోయిన నిర్మాణాలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. విద్య, వైద్య రంగాల్లో అవసరమైన పూర్తి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. భద్రతకు సంబంధించి ముందుగా ఆక్రమణలు తొలగించడం అవసరమన్నారు. గ్రామ, పట్టణ శివార్లలో ఉన్న ఆక్రమణలను రానున్న మూడు నెలల్లో తొలగించి వారికి అవసరమైన ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. దేశానికే మోడల్ నియోజకవర్గంగా ఉండిని తీర్చిదిద్దాలనేది తన కోరికన్నారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వెయ్యి కెమెరాలు ఒక్క నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం దేశంలోనే అరుదైన అంశమన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ.. ప్రతి విషయంలోనూ ప్రజలను భాగస్వాములను చేయడం అద్భుతమన్నారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ ఆస్మీ మాట్లాడుతూ.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, టిడిపి కూటమి నేతలు కోరా రామ్మూర్తి, జుత్తిగ నాగరాజు, మోటుపల్లి రామవరప్రసాద్ పాల్గొన్నారు. దాతలందరూ అక్కడికక్కడే చెక్కుల రూపంలో తమ విరాళాలు అందజేశారు. దాతలకు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కలెక్టర్ నాగరాణి, డిఐజి అశోక్‌కుమార్ శాలువాలు కప్పి సత్కరించారు.

ఆశా, సిహెచ్‌డబ్ల్యులకు వేతనాలు పెంచాలి

- ఒప్పంద జీవోలు అమలు చేయాలి
- ఎపి ఆశా వర్కర్స్, సిహెచ్‌డబ్ల్యు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - పార్వతీపురం

రాష్ట్రంలోని ఆశా వర్కర్లు, సామాజిక ఆరోగ్య కార్యకర్తల వేతనాలు పెంచాలని ఎపి ఆశా వర్కర్లు, సామాజిక ఆరోగ్య కార్యకర్తల సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి కోరారు. ఆశా వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యు సాధించిన విజయాలు - సవాళ్లు అన్న అంశంపై మంగళవారం ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.గౌరి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఏర్పడి 20ఏళ్లు అయిందని, అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించుకున్నామని చెప్పారు. ఒకప్పుడు ఆశా వర్కర్లకు పనికి తగ్గ పారితోషికం నుంచి రూ.10వేలు వేతనం సాధించామని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు రూ.400 నుండి రూ.4వేలకు వేతనం సాధించామని తెలిపారు. కానీ వీరికి కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యుటీ, యూనిఫామ్ వంటివి ఆశ వర్కర్లకు సాధించామని తెలిపారు. సిహెచ్డబ్ల్యులను ఆశాలుగా గుర్తించాలని, యూనిఫామ్ ఇవ్వాలని, రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ఇఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సెలవులు, క్యాజువల్స్ సెలవులు, మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లు, సిహెచ్ డబ్ల్యుల సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో జరుగు పోరాటంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు వి.ఇందిర, కార్యదర్శి శివాని, సిఐటియు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు డి.రమణారావు, వై.మన్మథరావు, నాయకులు లక్ష్మి, గంగాభవానీ, రాజేశ్వరి, మాలతి, లక్ష్మి, భూలక్ష్మి, బివి రమణ, ఎన్వై నాయుడు, సూరిబాబు, జి.వెంకటరమణ, కె.సాంబమూర్తి, అధిక సంఖ్యలో ఆశలు, సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

టిటిడి ఎస్టేట్ అధికారిగా సువర్ణమ్మ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్టేట్ అధికారిగా సువర్ణమ్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎండోమెంట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆమెను టిటిడి ఎస్టేట్ అధికారిగా బదిలీ చేశారు.

భీమవరంలో 'అక్కడ అమ్మాయి..ఇక్కడ అబ్బాయి' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - భీమవరం టౌన్ (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎవిజి సినిమాస్‌లో 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' చిత్ర యూనిట్ మంగళవారం సందడి చేసింది. హీరో ప్రదీప్, హీరోయిన్ దీపిక పిల్లి యూనిట్ సభ్యులు ప్రేక్షకులతో మాట్లాడారు. చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించేందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి చోటా విశేష స్పందన లభిస్తోందని, ప్రేక్షకులకు నచ్చే ప్రతి చిత్రాన్నీ చేస్తామని ప్రదీప్ అన్నారు. వారితో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
(CIN: L85110KA1987PLC008699)
76-14-95/11, 1వ అంతస్తు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012.
ఫోన్: 0866-2975223, 7625079223.
Email: gollapudi@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.24,33,492/-** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన **ఋణగ్రహీతలు: శ్రీ షైకు రామ్ ప్రసాద్ & శ్రీమతి షైకు శిరీషా** మరియు **హామీదారు: శ్రీమతి షైకు నాగలక్ష్మి** గార్లను కోరుతూ **తేది.03.02.2025న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.11.04.2025న** దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.24,33,492/-** మరియు వడ్డీ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ సబ్ డివిజన్, యనమలకుదురు గ్రామం, ఆర్.ఎస్.నెం.15/1, **"రేణుకా నిలయం"** అను పేరు గల అపార్ట్‌మెంట్ నందు 164-11 చ॥గ॥లు లేదా 137-217 చ॥మీ॥ల విస్తీర్ణంలో క్రింది అంతస్తులో గల ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** పంచాయితీ బజార్, **దక్షిణం:** ఎం.మోహనరావు గారి ఆస్తి, **పడమర:** ఎం.చంద్రశేఖరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఆర్.సుబ్బారావు గారి ఆస్తి.

"రేణుకా నిలయం" నందు 19-85 చ॥గ॥లు లేదా 16-597 చ॥మీ॥ల అవిభాజ్యపు అనిర్దేశ్యపు వాటాతో క్రింది అంతస్తులో గల ఫ్లాట్ నెం.జిఎఫ్-2, ప్లింత్ ఏరియా 565 చ॥అ॥లు, ఉమ్మడి ఏరియా 80 చ॥అ॥, బాల్కనీ 57 చ॥అ॥ మరియు కార్ పార్కింగ్ ఏరియా 30 చ॥అ॥లు, అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది : 15.04.2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : గొల్లపూడి (విజయవాడ) **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటిసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002)

వీరికి,

1) కర్పూరపు హీరంబరరావు (లేటు) యొక్క చట్టపరమైన వారసులు (ఋణగ్రహీత), హెచ్.నెం.1-243/2, గుళ్లపల్లి గ్రామం, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522309.
2) శ్రీమతి కర్పూరపు రాజ్యలక్ష్మి (సహ-ఋణగ్రహీత), భర్త: కె. హీరంబరరావు (లేటు), హెచ్.నెం.1-243/2, గుళ్లపల్లి గ్రామం, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522309.
3) శ్రీమతి కర్పూరపు అనూష (హామీదారు), తండ్రి: కె. హీరంబరరావు (లేటు), హెచ్. నెం.1-243/2, గుళ్లపల్లి గ్రామం, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522309.

మీరు, **కర్పూరపు హీరంబరరావు (లేటు)** తో కలిసి మా శాఖ నుండి **హౌసింగ్ లోన్** ను, దిగువ ఆస్తిని తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు **రూ.14,42,354/-** (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై రెండు వేల మూడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) లు బకాయి అయినారు మరియు **తేది. 31-01-2025** నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

స్థిరాస్థి వివరములు

గుంటూరు జిల్లా, కర్లపాలెం మండలం, యాజలి గ్రామం, వేణుగోపాలస్వామి గుడి దగ్గర, డోర్.నెం.15-12-1 దగ్గర, డి.నెం.790లో 145.2 చ॥గ॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం మరియు గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్. దీని సరిహద్దులు :**తూర్పు:** పంచాయితీ రోడ్, **దక్షిణం:** ఆర్ & బి రోడ్, **పడమర:** యమినేది సాంబయ్యకు చెందిన మార్గం **ఉత్తరం:** యనుముల రామకృష్ణకు చెందిన స్థలం.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా/తగ్గించకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా **ది.29-01-2025**న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు **ది. 31-01-2025** నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.

తేది : 15-04-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : తెనాలి కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

Union Bank of India
గాంధీనగర్ బ్రాంచి (01421)
26-13-26, సన్యాసి రాజు వీధి, గాంధీనగర్, విజయవాడ-520003.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీ వేమూరి సుబ్బారావు, తండ్రి: శ్రీనివాసులు, హెచ్.నెం.24-28/2-35, ఎస్.బి.వి.ఎస్ రెసిడెన్సీ, నందమూరి నరసింహారావు వీధి, దుర్గాపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. **(ఋణగ్రహీత). 2) శ్రీమతి వేమూరి మల్లీశ్వరి,** భర్త: వేమూరి సుబ్బారావు, హెచ్.నెం.24-28/2-35, ఎస్.బి.వి.ఎస్ రెసిడెన్సీ, నందమూరి నరసింహారావు వీధి, దుర్గాపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. **(హామీదారు).**

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్ బ్రాంచి వారికి శ్రీ వేమూరి సుబ్బారావు మరియు శ్రీమతి వేమూరి మల్లీశ్వరి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-01-2025** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 25-03-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గాంధీనగర్ బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-01-2025** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి:

1వ ఐటమ్: కృష్ణాజిల్లా, విజయవాడ, నందమూరి నరసింహారావు వీధి, ఎస్.బి.వి.ఎస్ రెసిడెన్సీ, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నెం.153/5, తదుపరి ఆర్.ఎస్.నెం.153/5 భాగం, ఎన్.టి.ఎస్.నెం.27, తదుపరి ఎన్.టి.ఎస్.నెం.27 భాగం, ఎం.డబ్ల్యూ.నెం.19 ఆర్.డబ్ల్యూ.నెం.14, బ్లాక్ నెం. 33, అసెస్‌మెంట్ నెం.1073186886, తదుపరి అసెస్‌మెంట్ నెం.16203ఎఫ్, డి.నెం.24-19-27/2 (పాతది), 24-28-2/35 (కొత్తది), నివాస ఫ్లాట్ (ఆర్.సి.సి రూఫ్డ్ 3వ అంతస్తు) శ్రీమతి వేమూరి మల్లీశ్వరి, భర్త: సుబ్బా రావు గారికి చెందినది. **స్థలం హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** శ్రీ సరస్వతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** తోట వెంకట రమణ గారి ఆస్తి, **ఉత్తరం:** మార్నేని వరలక్ష్మమ్మ గారి ఆస్తి, **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** మెట్లు, హాల్ మరియు బాల్కనీ, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము. **2వ ఐటమ్:** కృష్ణాజిల్లా, విజయవాడ, అజిత్ సింగ్ నగర్, శుభోదయ పబ్లిక్ స్కూల్ దగ్గర, తిలక్ రోడ్డు, డి.నెం. 43-122-13, ఆర్.ఎస్.నెం.17 పార్ట్, ఎం.డబ్ల్యూ. నెం.21, బ్లాక్ నెం.122, ప్లాట్ నెం. 3069 పి, అసెస్‌మెంట్ నెం. 140033 (పాతది), 1073060140 (కొత్తది), గల నివాస భవనం (ఆర్.సి.సి రూఫ్డ్ జి.ఎఫ్+ఎఫ్.ఎఫ్+ఎస్.ఎఫ్) శ్రీ వేమూరి సుబ్బా రావు, తండ్రి: శ్రీనివాసులుకు చెందిన ఆస్తి హద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.3068 భాగం యొక్క ఆస్తి, **దక్షిణం:** ప్లాట్ నెం.3069 భాగం యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. **3వ ఐటమ్:** కృష్ణాజిల్లా, విజయవాడ, దుర్గాపురం, నందమూరి నరసింహ రావు వీధి, ఎస్.బి.వి.ఎస్ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.ఎస్.నెం: 153/5, తదుపరి ఆర్.ఎస్.నెం.153/5 పార్ట్, ఎన్.టి.ఎస్.నెం. 27, తదుపరి ఎన్.టి.ఎస్.నెం.27 భాగం, ఎం.డబ్ల్యూ.నెం.19. ఆర్.డబ్ల్యూ.నెం.14, బ్లాక్ నెం. 33, అసెస్‌మెంట్ నెం.16203ఎఫ్, 535355 (పాతది), 1073186886(పన్ను), డోర్ నెం: 24-19-27/2 (పాతది), 24-28/2-35 (కొత్తది)లో ఆర్.సి.సి రూఫ్డ్ మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ శ్రీమతి వేమూరి మల్లీశ్వరి, భర్త. వి. సుబ్బారావు గారికి చెందినది. **స్థలం హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** శ్రీ సరస్వతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** తోట వెంకట రమణ గారి ఆస్తి, **ఉత్తరం:** మార్నేని వరలక్ష్మమ్మ గారి ఆస్తి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **పడమర:** శ్రీ సరస్వతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** తోట వెంకట రమణ గారి ఆస్తి, **ఉత్తరం:** మార్నేని వరలక్ష్మమ్మ గారి ఆస్తి.

తేది: 10.04.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మామిడి రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
వాతావరణ మార్పులు కారణంగా పంట నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా వస్తున్న ఆకాల వర్షాలకు తోడు ఆది, సోమవారాల్లో వచ్చిన వడగాడ్పుల కారణంగా కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల్లో కోతకు వచ్చిన మామిడి పంట నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. చేతికొచ్చిన పంట నేల రాలటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. ఉద్యానశాఖ అధికారులు వెంటనే నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ వ్యతిరేకం

- మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప
వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ వ్యతిరేకమని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. వైఎస్‌ఆర్ జిల్లా కడపలోని తన నివాసంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 13, 14, 15, 21, 25, 26, 29, 30 300-ఎ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా వైసిపి తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, ఇందుకు సంబంధించి ఈ నెల 16న కోర్టులో హియరింగ్‌కు వస్తుందని తెలిపారు. మొదటి నుంచి ఈ బిల్లుకు వైసిపి వ్యతిరేకమని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వైసిపి ఎంపిలకు విప్ కూడా జారీ చేశారని వివరించారు. వైసిపిపై టిడిపి దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా దుష్ప్రచారం మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో కార్పొరేటర్ షఫీ, వైసిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మే 2న అమరావతి పున:ప్రారంభం

- హాజరుకానున్న ప్రధాని
- అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలి
- మంత్రులతో చంద్రబాబు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి
రాష్ట్ర రాజధాని అమరావతి నగర పనులను మే నెల 2వ తేదిన పున: ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో కొద్దిసేపు ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా రాజధాని అంశాన్ని ప్రస్తావించిన సిఎం పనుల పున:ప్రారంభ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారని సమాచారం. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆహ్వానించామని, హాజరు కావడానికి ప్రధాని అంగీకరించారని మంత్రులకు సిఎం చెప్పినట్లు తెలిసింది. ప్రధాని హాజరువుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లను సక్రమంగా చేయాలని ఆయన సూచించారు.

మంత్రుల పేషీలపై సీరియస్

అధికారుల తీరుపైనా గట్టిగానే చర్చ జరిగినట్లు తెలిసింది. మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఓఎస్‌డిల వంటి అధికారులపై పదేపదే ఆరోపణలు వస్తుండటంతో ఆయన తీవ్రంగానే స్పందించినట్లు సమాచారం. ఇకపై అటువంటి విమర్శలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించినట్లు తెలిసింది. ఇదే సమయంలో కొంతమంది మంత్రులకూ ఆయన చురకలు అంటించినట్లు తెలిసింది. వారు కూడా తమ వ్యవహారశైలిని మార్చుకోవాలని తేల్చిచెప్పినట్లు సమాచారం.

వైసిపి తీరును అడ్డుకోవాలి

రాష్ట్రంలో వైసిపి మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని చంద్రబాబు ఈ సందర్భంగా ఆరోపించినట్లు సమాచారం. వక్ఫ్ బిల్లుపై ముస్లింలను, గోవుల మరణాల పేరిట హిందువులను, పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఇంకా వివరాలు బటకు రాకముందే అతనిని హత్య చేశారంటూ ఆ పార్టీ నేతలు బాహాటంగా ఆరోపణలు చేసిన విషయాన్ని కొందరు మంత్రులు చంద్రబాబు దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సమాచారం. తిరుమలలో గోవుల మరణాలను కూడా రాజకీయం చేశారని, గత ప్రభుత్వ హయాంలో గోరక్షణ కేంద్రాలను నిర్వీర్యం చేసిన వారే ఇప్పుడు గోవులకు రక్షణ లేదంటూ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపైనా దర్యాప్తు చేయించాలని కొంతమంది మంత్రులు డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఇక వక్ఫ్ బిల్లుకు లోక్‌సభలో వ్యతిరేకంగా ఓటుచేసిన ఆ పార్టీ, రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటుచేసి ద్వంద్వ విధానాన్ని బయటపెట్టుకుందని అన్నారు. చివరకు దీనిని వ్యతిరేకిస్తున్నట్లు చెబుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని, ఇది ఎలా సడడు అవుతుందని కొందరు మంత్రులు ప్రశ్నించినట్లు సమాచారం.

మస్తాన్ దర్గా స్వాధీనానికి నోటీసులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి
గుంటూరులోని మస్తాన్ దర్గా స్వాధీనానికి జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు దర్గా ధర్మకర్త రావి రామోహనరావుకు మంగళవారం నోటీసులు జారీ చేశారు. బుధవారం దర్గాను స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. ముస్లిములు నిర్వహించాల్సిన దర్గాను హిందువులు నిర్వహించడాన్ని ఇటీవల జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే తప్పుపట్టినట్టు తెలిసింది. ధర్మకర్త రావి రామ్మోనరావు కుమారుడు మస్తాన్ సాయి హైదరాబాద్‌లో వందలాది మంది యువతులను అశ్లీలంగా వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేసిన కేసుల్లో అరెస్టు అయిన నేపథ్యంలో గుంటూరుకు చెందిన పలువురు దర్గా నిర్వహణపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రామ్మోహనరావు అక్రమ సంపాదన వల్లే ఆయన కుమారుడు మస్తాన్ సాయి విచ్చలవిడిగా ప్రవరిస్తున్నారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్గా అంశంపై కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో దర్గా స్వాధీనం కోసం వక్ఫ్ బోర్డు అధికారులు నోటీసులు జారీ చేశారు. తన తండ్రి హయాం నుంచి దర్గాను తామే నిర్వహిస్తున్నామని, కొంతమంది కావాలని ఫిర్యాదు చేసి స్వాధీనం కోసం తమపై ఒత్తిడి తెస్తున్నారని దర్గా ధర్మకర్త రామ్మోహనరావు తెలిపారు. శ్రీ హజరత్ కాలే మస్తాన్ షా ఔలియా సంరక్షణ బాధ్యతలు తమ పూర్వీకుల నుండి నిర్వహిస్తున్నామని చెప్పారు. దర్గా వక్ఫ్ పరిధిలోకి రాదని, 1892లోనే మద్రాస్ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. 2000 సంవత్సరంలో గుంటూరు జిల్లా కోర్టు తన జడ్జిమెంట్‌లో మస్తాన్ దర్గా వక్ఫ్ పరిధిలోకి రాదని చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఏ విధంగా వక్ఫ్ బోర్డు సభ్యులు దర్గాను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డుకు సంబంధం లేకపోతే 2020 వరకు వక్ఫ్‌బోర్డుకు రామ్మోహనరావు రుసుము ఎలా చెల్లించారని అధికారులు ప్రశ్నించారు. దీంతో దర్గా నిర్వహణ వివాదంలో చిక్కుకుంది.

దర్గా (ఫైల్‌ఫోటో)

విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజినీర్స్ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ అదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం విద్యుత్ రంగంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా చండీగఢ్‌లో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. లాభాల బాటలో నడుస్తున్న డిస్కమ్‌ను ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని, అదానితో కుదుర్చుకున్న అన్ని రకాల ఒప్పందాలనూ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శనరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి సత్యనారాయణ, ఎంసిహెచ్ వీరాంజనేయులు, నాయబ్ రసూల్, జివి రాఘవయ్య, పి చంద్రశేఖర్, సిపిడిసిఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ రాజు, డి వెంకటేశ్వరరావు, ఎస్‌పిడిసిఎల్ అధ్యక్షులు ఎన్ శివశంకర్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు ముజఫర్ అహ్మద్, ఉమామహేశ్వరరావు, పి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధి కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

- బకాయి వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ వద్ద ఉపాధి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్
పనుల వద్ద చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, 12 వారాల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఉపాధి హామీ కార్మికులు ధర్నా చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివనాగరాణి, జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎం.నరసింహ నాయక్ మాట్లాడారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. కేంద్రం బడ్జెట్‌లో నిధులు తగ్గించేస్తోందని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులకు 12 వారాల వేతన బకాయిలు ఉన్నాయని, వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. క్రమం తప్పకుండా వారం వారం బిల్లులు చెల్లించాలని, పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు, నీడ వసతి, మంచినీళ్ల ఏర్పాటు చేయాలని చట్టంలో పేర్కొన్న అధికారులు మాత్రం అమలు చేయడం లేదన్నారు. కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్న మేటీలను తొలగించి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారినే అధికారులు ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. కొన్ని గ్రామాలలో కార్మికులు పనులు అడుగుతున్నా కల్పించడం లేదన్నారు. రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్‌ఛార్జి జెసి రామ్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోండి

- ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
పల్నాడు జిల్లా శావల్యాపురం, బొల్లాపల్లి మండలాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మధ్యాహ్న పథకం, పాఠశాల పారిశుధ్యం డైరెక్టర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 3 వేల మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అక్రమంగా తొలగించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం మతుకుపల్లి ఎంయుపి పాఠశాలలో 2002 నుంచి ఈ పథకం నిర్వహిస్తున్న చిన జెనెమ్మ, వైకల్లు ఎంయుపి పాఠశాలలో ఈ పథకం నిర్వహిస్తున్న కొర్రపాటి సుబ్బాయమ్మలను కార్మికులను 2024 ఆగస్టులో అక్రమంగా తొలగించారని తెలిపారు. బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెం గ్రామంలో ఎంపిపి పాఠశాలలో ఉసకల ఆదెమ్మ 2004 నుంచి పని చేస్తుండగా ఈ ఏడాది జనవరిలో తొలగించినట్లు తెలిపారు. అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అప్పగించాలని రమాదేవి డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

ప్రజాశక్తి-యంత్రాంగం
రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాస్‌లో పని చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ (కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్) కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, జిఒ 36 ప్రకారం వేతనాలు రూ.21 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల కార్మికులు నిరసనలు తెలిపారు. కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని, మృతి చెందిన పారిశుధ్య కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఎదుట ధర్నా చేశారు. తమ సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని, సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. సుమారు 7 గంటలపాటు కార్యాలయం ఎదుట కార్మికులు బైఠాయించారు.

పోలీసుల జోక్యంతో అడిషనల్ కమిషనర్ నందన్ కార్పొరేషన్ కార్యాలయం చేరుకొని యూనియన్ నాయకులు కార్మికులతో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించేందుకు నెల రోజులు గడువు ఇవ్వాలని కోరడంతో కార్మికులు ఆందోళన విరమించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస, ఇచ్ఛాపురం మున్సిపాల్టీ కార్యాలయాల వద్ద కార్మికులు ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మున్సిపల్ కార్యాలయం, అనంతపురం నగర పాలకసంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ఇంకొల్లులోని పూసపాడు అడ్డరోడ్డు వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

నల్ల బర్లీని కొనుగోలు చేయాలని రాస్తారోకో

ప్రజాశక్తి-పర్చూరు (బాపట్ల జిల్లా)
గిట్టుబాటు ధర కల్పించి నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా రైతులు రాస్తారోకో నిర్వహించారు. పర్చూరులోని బొమ్మల సెంటర్లో రైతు సంఘం, కౌలురైతు సంఘం నాయకులతో కలిసి ఎర్ర జెండాలను ఊపుతూ కొద్దిసేపు వాహనాలను ఆపి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ గోడుని పట్టించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ గతేడాది ధరలకే బర్లీ పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి.. న్యాయం చేయాలన్నారు. దళారులు మద్దతు ధరను పదేపదే మార్చకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విదేశీ సిగరెట్లలో ఎక్కువగా ఉపయోగించే బర్లీ పొగాకును టొబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పొగాకు రైతులు చేతివృత్తుల సంఘం జిల్లా నాయకులు పి కొండయ్య, పొగుకు రైతులు పాల్గొన్నారు.

జిల్లాలోని ఇంకొల్లు మండలంలోని కొనికి కట్టావారిపాలెం సెంటర్ వద్ద నల్లబర్లీ పొగాకు రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి నాయకులు తలపనేని రామారావు, రైతుసంఘం ప్రకాశం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదన్నారు. రైతుల సమస్యలు వారికి పట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఇంకొల్లు మండలం పూసపాడు అడ్డరోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ల రామకోటేశ్వరావు మాట్లాడారు. రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభించకపోతే పోరాటాలు విస్తరిస్తాయని హెచ్చరించారు.

భూమనపై టిటిడి ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో
తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలక మండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుపతి అర్బన్ ఎస్‌పి హర్షవర్ధన్ రాజుకు టిటిడి ఫిర్యాదు చేసింది. ఎస్‌వి గోశాలలో గోవుల మృతిపై అసత్య ఆరోపణలు చేసిన కారణంగా కేసు నమోదు చేయాలని పోలీసులను పాలకమండలి సభ్యులు జి భాను ప్రకాశ్ రెడ్డి ఫిర్యాదులో కోరారు.

ఎస్‌వి గోశాలలో వంద గోవులు మరణించాయంటూ, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

స్పీడ్ బ్రేకర్స్‌పై పిల్

ప్రజాశక్తి-అమరావతి
రోడ్డుపై ఇష్టానుసారంగా స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాలు ఉన్నాయంటూ అడ్వకేట్ తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సీ) నిబంధనలకు అనుగుణంగా స్పీడ్ బ్రేకర్లు ఉండాలన్నారు. అలా లేని వాటిని తొలగించడమో లేక రూల్స్‌కు అనుగుణంగా ఉండేలా సరిచేయడమో చేయాలని కోరారు. రాష్ట్ర రహదారులు, జిల్లా ప్రధాన రహదారులు, జిల్లా రహదారులు, గ్రామీణ రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం ప్రతి స్పీడ్ బ్రేకర్ 3.7 మీటర్ల వెడల్పు, 0.10 మీటర్ల ఎత్తు ఉండాలన్నారు. వాహనం పైకెక్కి దిగేటప్పుడు 17 మీటర్ల వ్యాసార్థం ఉండాలన్నారు. కనబడేలా తెలుపు, పసుపు రంగులు వేయాలన్నారు. రోడ్డు పక్కన సైన్ బోర్డులు ఉండాలన్నారు. ఈ పిల్‌ను బుధవారం హైకోర్టు విచారణ చేయనుంది.

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి నష్టం

- గత సీట్ల నిష్పత్తి ప్రకారం చేస్తే అన్ని రాష్ట్రాలకూ సమన్యాయం
- సదస్సులో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా
లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టమని, అయితే, జనాభా ప్రాతిపదికన కాకుండా ఆయా రాష్ట్రాల్లో ఇప్పటి వరకున్న సీట్ల నిష్పత్తి ప్రకారం పునర్విభజన జరగడం ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం జరుగుతుందని, దేశ సమైక్యతకు భంగం కలగకుండా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన - ఫెడరలిజం' అంశంపై నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సదస్సు జరిగింది. విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి అధ్యక్షత వహించిన ఈ సదస్సులో కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 543గా ఉన్న లోక్‌సభ స్థానాలు 848కు పెరుగుతాయన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహించి పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉందని, 1976 అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ 42వ రాజ్యాంగ సవరణ చేసి 25 ఏళ్ల పాటు పునర్విభజన జరగకుండా చేశారని తెలిపారు. 2001లో అప్పటి ప్రధాని వాజ్‌పేయిని అప్పటి తమిళనాడు సిఎం కరుణానిధి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కలిసి పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయన్ని వివరించి, 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 వరకు వాయిదా వేయించారని వివరించారు. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు దశాబ్దాలుగా జనాభా నియంత్రణ జరిగిందని, ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో వెనుకబాటుతనం కారణంగా జనాభా విపరీతంగా పెరిగిందని తెలిపారు. ఈ జనాభా ప్రకారం పార్లమెంట్ సీట్లను పెంచితే ఉత్తరప్రదేశ్‌లో 88 సీట్లు 128కు పెరుగుతాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 42 నుండి 48కు పెరుగుతాయని, దీనివల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యత దెబ్బతిని దేశ సమైక్యతకు భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మోడీని టిడిపి, జనసేన పార్టీలు నిలదీయాలని, తమ అభిప్రాయమేమిటో ప్రజలకు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని కోరారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బి.సలీం మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో మత రాజకీయాల ద్వారా తమ అధికారాన్ని మరో 25 ఏళ్లు నిలబెట్టుకోవడానికి మోడీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బి.నాగప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

సదస్సులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ఎగిసిన వాణిజ్య లోటు

- మార్చిలో 21.5 బిలియన్లకు చేరిక
- భారత ఎగుమతులు డీలా

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత ఎగుమతులు డీలా పడటంతో మరోవైపు దిగుమతులు పెరగడంతో దేశ వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాణిజ్యలోటు 14.05 బిలియన్ డాలర్లతో మూడు ఏళ్ల కనిష్ట స్థాయి వద్ద నమోదు కాగా.. తిరిగి మార్చిలో ఏకంగా 21.54 బిలియన్లకు ఎగిసింది. ఒక్క సారిగా దిగుమతులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. గడిచిన మార్చిలో భారత సరుకుల దిగుమతులు 11.3 శాతం పెరిగి 64.51 బిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇవి ఫిబ్రవరిలో 50.96 బిలియన్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో సరుకుల ఎగుమతులు మాత్రం 0.7 శాతం పెరిగి 41.97 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి.

గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో స్థూల భారత ఎగుమతులు స్వల్పంగా 0.08 శాతం పెరిగి 437.42 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మరోవైపు దిగుమతులు 6.62 శాతం పెరిగి రూ.720.24 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. "గతేడాది సరుకుల ఎగుమతుల్లో పెరుగుదలను సాధించాము. ముఖ్యంగా పెట్రోలియంయేతర ఎగుమతులు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఈ రంగం ఏకంగా 6 శాతం వృద్ధిని కనబర్చింది." అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో బంగారం దిగుమతులు 58.01 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది 45.54 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

చౌక ధరలో రెడ్‌మీ నుంచి ఎ5 స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : షావోమికి చెందిన రెడ్‌మీ భారత మార్కెట్లోకి బడ్జెట్ ధరలో కొత్తగా ఎ5 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. 6.88 అంగుళాల డిస్‌ప్లే, 32 ఎంపి ప్రధాన కెమెరా సహా 8ఎంపి సెల్ఫీ కెమెరా, యుఎస్‌బి టైప్ సి పోర్ట్, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ ఫీచర్లతో దీన్ని రూపొందించింది. 3జిబి, 64 జిబి వేరియంట్ ధరను రూ.6,499గా, 4జిబి, 128 జిబి వేరియంట్ ధరను రూ.7,499గా నిర్ణయించింది. ఏప్రిల్ 16 నుంచి అందుబాటులోకి రానున్న ఈ ఫోన్‌ను మైక్రో ఎస్‌డి కార్డ్ సాయంతో 1టిబి వరకు మెమోరిని పెంచుకునే సౌలభ్యం ఉందని ఆ కంపెనీ తెలిపింది.

సెన్సెక్స్ 1600 పాయింట్ల పరుగు

ముంబయి : వరుసగా రెండో సెషన్‌లోనూ భారత స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. కొనుగోళ్ల మద్దతుతో మంగళవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 1,578 పాయింట్లు పెరిగి 76,735కు చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 500 పాయింట్లు లాభపడి 23,328 వద్ద ముగిసింది. అమెరికా బాండ్‌ల పతనం, వాణిజ్య చర్చల ఆశాభావం, డాలర్ బలహీనత, యుఎస్ ఫెడ్ విధానాలపై భిన్నాభిప్రాయాలు, ఆర్‌బిఐ ద్రవ్యోల్బణ అంచనాల తగ్గుదల మార్కెట్లకు ప్రధాన మద్దతును అందించాయి. ట్రంప్ సుంకాలను 90 రోజులు పాటు నిలిపివేసిన తర్వాత వాణిజ్య చర్చలు జరిగే అవకాశం ఉందని నిపుణుల అంచనాలు మార్కెట్లలో విశ్వాసాన్ని పెంచాయి.

తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం

ముంబయి : దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీలో తగ్గుదల చోటు చేసుకుంది. ఈ ఏడాది మార్చిలో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 3.34 శాతానికి దిగివచ్చిందని కేంద్రం వెల్లడించింది. ఇది 2019 సెప్టెంబర్ నాటి కనిష్ట స్థాయి. గడిచిన ఫిబ్రవరిలో సిపిఐ 3.61 శాతంగా చోటు చేసుకుంది. కాగా ఇటీవల అహారోత్పత్తుల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం సూచీ సానుకూలంగా నమోదయ్యిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మొత్తం సిపిఐలో సగం మేర వాటా కలిగిన ఆహార ద్రవ్యోల్బణం 2.69 శాతానికి పడిపోయింది. ఇది ఫిబ్రవరిలో 3.75 శాతంగా నమోదయ్యింది.

పోలీసుశాఖలో మహిళా కోటా అధమం

- ఉన్నత స్థానాల్లో 960 మందే
- కానిస్టేబుల్ స్థాయిలోనే 90 శాతం మంది

న్యూఢిల్లీ : పోలీసు శాఖలో మహిళల కోటా అమలు కావడం లేదు. అత్యధికులు కానిస్టేబుల్ స్థాయిలోనే మగ్గిపోతున్నారు. మంగళవారం విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ (ఐజెఆర్) 2025 నివేదిక ప్రకారం, డైరెక్టర్ జనరల్ లేదా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వంటి సీనియర్ పదవుల్లో ఉన్నది వెయ్యిలోపే. దాదాపు 90 శాతం మంది మహిళలు కానిస్టేబుల్ స్థాయిలోనే పనిచేస్తున్నారు. పోలీసుల్లోని 2.4 లక్షల మంది మహిళల్లో, 960 మందే ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్) ర్యాంకుల్లో ఉండగా, 24,322 మంది డిప్యూటీ సూపరింటెండెంట్, ఇన్‌స్పెక్టర్ లేదా సబ్-ఇన్‌స్పెక్టర్ వంటి నాన్-ఐపిఎస్ ఆఫీసర్ పదవులను కలిగి ఉన్నారు.

"పోలీస్, న్యాయవ్యవస్థ, జైళ్లు, చట్ట సహాయం సామర్థ్యంపై రాష్ట్రాల ర్యాంకింగ్" అనే నివేదిక, చట్ట అమలులో లింగ వైవిధ్యం ఆవశ్యకత గురించి అవగాహన పెరుగుతున్నప్పటికీ, పోలీసు దళంలో మహిళా ప్రాతినిధ్యం కోసం ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం తన లక్ష్యాన్ని చేరుకోలేదని పేర్కొంది.

జనవరి 2023 నాటికి, పోలీసులలో మొత్తం మహిళల ప్రాతినిధ్యం - సివిల్ పోలీస్, డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ (డిఎఆర్), స్పెషల్ ఆర్మ్డ్ పోలీస్ బెటాలియన్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ (ఐఆర్‌బి) - 12.3 శాతంగా ఉందని, ఇది జనవరి 2022లో 11.7 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది.

18 పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో, బీహార్ 24 శాతంతో, పోలీసులలో మహిళా ప్రాతినిధ్యంలో ముందుంది. 2022లో 21 శాతం నుండి 2024లో 24 శాతానికి బీహార్‌లో వారి ప్రాతినిధ్యం పెరిగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో సహా తొమ్మిది ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తగ్గుదల నమోదైంది.

మధ్యప్రదేశ్ 133 మంది మహిళా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లను కలిగి ఉండి, జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

చట్ట అమలులో లింగ వైవిధ్యం అవసరం గురించి అవగాహన పెరుగుతున్నప్పటికీ, పోలీసు శాఖలో మహిళా ప్రాతినిధ్యానికి సంబంధించి ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం తన లక్ష్యాన్ని చేరుకోలేదని నివేదిక పేర్కొంది.

33 శాతం మహిళల కోటా అమలుకు ఇప్పటి పరిస్థితులు కొనసాగితే ఆంధ్రప్రదేశ్, బీహార్‌లకు దాదాపు మూడు సంవత్సరాలు పడుతుందని, జార్ఖండ్, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులకు దాదాపు 200 సంవత్సరాలు పడుతుందని నివేదిక పేర్కొంది.

హైకోర్టుల్లో మహిళల సంఖ్య 14 శాతమే

దిగువ న్యాయవ్యవస్థలో 38 శాతం మంది మహిళలు ఉండగా, హైకోర్టులలో ఈ సంఖ్య 14 శాతానికి పడిపోయిందని కూడా నివేదిక కనుగొంది.

ఫిబ్రవరి-మార్చి 2025 వరకు ఉన్న డేటా ఆధారంగా, న్యాయమూర్తుల విషయానికొస్తే, అన్ని రాష్ట్రాలలో సబార్డినేట్ న్యాయవ్యవస్థలో మహిళల వాటా క్రమంగా పెరిగినప్పటికీ, హైకోర్టులలో ఇలాంటి పెరుగుదల కనిపించలేదని పేర్కొంది.జిల్లా న్యాయవ్యవస్థలో కూడా అదే కాలంలో మహిళల వాటా 38 శాతానికి పెరిగింది. అయితే, జిల్లా న్యాయవ్యవస్థలో షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సి) వాటా వరుసగా 5 శాతం, 14 శాతం వద్ద తక్కువగా ఉంది.

అదనంగా, షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టి), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి)లతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సి) కోసం ఉద్యోగ కోటా లక్ష్యాలను తక్కువ రాష్ట్రాలు చేరుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. అధికారుల స్థాయిలో, 5 రాష్ట్రాలు మాత్రమే ఎస్‌సి కోటాను చేరుకున్నాయి, 7 రాష్ట్రాలు ఎస్‌టి కోటాను చేరుకున్నాయి. 9 రాష్ట్రాలు ఒబిసి కోటాను చేరుకున్నాయి.పోలీసు శాఖలో ఎస్‌సిలు 17 శాతం, ఎస్‌టిలు 12 శాతం ఉన్నారు, ఇది దామాషా ప్రాతినిధ్యంలో లేదు.

10 లక్షల మందికి 15 మందే న్యాయమూర్తులు

భారతదేశంలో పది లక్షల మందికి 15 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారని, ఇది లా కమిషన్ 1987లో సిఫార్సు చేసిన 50 మంది కంటే చాలా తక్కువ అని కూడా నివేదిక పేర్కొంది. హైకోర్టులు 33 శాతం ఖాళీలతో, జిల్లా కోర్టులు 21 శాతం ఖాళీలతో పనిచేస్తున్నాయి. దీని ఫలితంగా అలహాబాద్, మధ్యప్రదేశ్ వంటి హైకోర్టులలో ప్రతి న్యాయమూర్తికి 15,000 కేసుల వరకు భారీ పనిభారం ఏర్పడుతుంది. జిల్లా కోర్టు న్యాయమూర్తులు సగటున ఒక్కొక్కరు 2,200 కేసులను నిర్వహిస్తున్నారు. జాతీయ సగటు ఆక్యుపెన్సీ రేటు 131 శాతంగా ఉంది.

"2030 నాటికి జైలు జనాభా అందుబాటులో ఉన్న స్థలానికి భిన్నంగా ఉండే అవకాశం ఉంది" అని వారు చెప్పారు, భారతదేశ జైలు జనాభా 2030 నాటికి 6.8 లక్షలకు చేరుకుంటుందని అంచనా.

ఉత్తరప్రదేశ్‌లో కొన్ని చెత్త కేసులు ఉన్నాయి. అక్కడి ప్రతి మూడు జైళ్లలో ఒకటి దాని సామర్థ్యంలో 250 శాతానికి పైగా ఉందని నివేదిక పేర్కొంది. జైళ్లలో వైద్య సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారు. ఖైదీ-వైద్యుల నిష్పత్తి సిఫార్సు చేయబడిన 300:1కి భిన్నంగా 775:1 వద్ద ఉంది.

హర్యానా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌తో సహా అనేక పెద్ద రాష్ట్రాల్లో, ఈ నిష్పత్తి 1,000:1ని మించిపోయింది. చిన్న రాష్ట్రాలలో, సిక్కిం అగ్రస్థానంలో నిలిచింది, తరువాత హిమాచల్ ప్రదేశ్ మరియు అరుణాచల్ ప్రదేశ్ ఉన్నాయి.

2022 మరియు 2025 మధ్య పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా అత్యంత మెరుగుదలను చూపించాయి. ఈ నివేదిక 25 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ల పనితీరును కూడా అంచనా వేసింది వ్యవస్థాగత సంస్కరణలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే, న్యాయ వ్యవస్థ బలహీనులు మరియు అణగారిన వారిపై అసమానంగా భారం పడుతూనే ఉంటుందని ఐజెఆర్ నివేదిక హెచ్చరించింది.

న్యాయం అందించడంలో 18 పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో కర్ణాటకను అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా ఆ నివేదిక పేర్కొంది.

ఎంఎ బేబీకి అభినందనలు తెలుపుతున్న క్యూబా రాయబారి, ఇతరులు

ఎంఎ బేబీకి క్యూబా రాయబారి అభినందనలు

- పార్టీ కేంద్ర కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం కేంద్ర కార్యాలయాన్ని క్యూబా రాయబారి సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీకి అభినందనలు తెలిపారు. మంగళవారం నాడిక్కడ కేంద్ర కార్యాలయం (ఎకెజి భవన్)ను క్యూబా రాయబారి జువాన్ కార్లోస్, రాయబార కార్యాలయ ప్రతినిధి అబెల్ డెస్ప్రెగ్నే సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల మదురైలో జరిగిన సిపిఎం 24వ అఖిల భారత మహాసభలో క్యూబా సంఘీభావ తీర్మానం ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్మానం అమలుకు సిపిఎం అన్ని విధాలా కృషి చేస్తుందని బేబీ పేర్కొన్నారు. ఆగస్టు 13 నుంచి ఫైడల్ క్యాస్ట్రో శతజయంత్యుత్సవాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎఐఎడిఎంకె నేత, మాజీ మంత్రి బాలాజీపై విచారణకు గవర్నర్ అనుమతి

- సుప్రీంకు తెలిపిన ప్రభుత్వం

న్యూఢిల్లీ : ఎఐఎడిఎంకె ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలకు నగదు కుంభకోణం కేసులో అప్పటి రాష్ట్ర మంత్రి కెటి రాజేంద్ర బాలాజీపై విచారణకు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఇటీవల అనుమతి ఇచ్చారు. ఈ విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు మంగళవారం వెల్లడించింది. అవినీతి నిరోధకం చట్టం 1988లోని సెక్షన్ 19 కింద బాలాజీని విచారణ చేయడానికి ఈ నెల 11న గవర్నర్ అనుమతి ఇచ్చినట్లు ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది అమిత్ ఆనంద్ తివారీ, న్యాయవాది సబరీష్ సుబ్రమణియన్ సుప్రీంకోర్టుకు తెలిపారు. 2021లో నమోదైన కేసులో ఇప్పటివరకూ అనుమతి ఇవ్వకుండా జాప్యం చేస్తూ వస్తున్న గవర్నర్ తా.ఆగా అనుమతి ఇవ్వడం గమనార్హం. ఇటీవలే అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై సంతకం చేయకుండా ఏళ్ల తరబడి తనవద్దే నిలిపి ఉంచుకున్నందుకు గవర్నర్ రవిని సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టిన సంగతి తెలిసిందే.

పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బాలాజీ ఈ కుంభకోణానికి పాల్పడ్డారంటూ విరుదునగర్ జిల్లాలో రెండు ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. ఛార్జిషీట్లు దాఖలు చేయడానికి గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఈ విషయంపై సుప్రీంకోర్టును రాష్ట్రప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో మార్చి 7న జరిగిన విచారణలో రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనపై తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసును సిబిఐకి బదిలీ చేస్తూ జనవరిలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అడ్వకేట్ జనరల్ అమిత్ ఆనంద్ తివారీ మంగళవారం విచారణలో వ్యతిరేకించారు. ఈ దర్యాప్తు ఇప్పటికే పూర్తయిందని, ఇప్పుడు సిబిఐకి బదిలీ చేయడం వలన కొత్తగా మళ్లీ దర్యాప్తు చేయడానికి అవకాశం ఉంటుందని వాదనలు వినిపించారు.

అంబేద్కర్ దినోత్సవంగా ఏప్రిల్ 14

- ప్రకటించిన న్యూయార్క్ సిటీ

న్యూయార్క్ : ఇక నుంచి ప్రతి ఏటా ఏప్రిల్ 14ను 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దినోత్సవం'గా న్యూయార్క్ సిటీ జరుపుకోనుంది. ఈ మేరకు నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ నిర్ణయం తీసుకున్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాన్ని మేయర్ కార్యాయంలో ఉన్నతాధికారి దిలీప్ చౌహాన్ ప్రకటించారు. అంబేద్కర్ ఆదర్శాలు సరిహద్దులు, కాలానికి అతీతంగా ఉంటా యని ఈ సందర్భంగా చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే కూడా పాల్గొన్నారు.

ఏమిటీ వ్యాఖ్యలు?

(3వ పేజీ తరువాయి)

నుండి వారు పారిపోయారని తెలుస్తోందని పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది హెచ్ఎస్ ఫూల్కా వాదించారు. మార్చి 17న అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు మార్చి చివరిలో స్టే విధించింది. అత్యాచార ఆరోపణలపై విచారణా కోర్టు నుండి తనకు సమన్లు రావడంపై నిందితుడు వేసిన రివిజన్ పిటిషన్‌పై హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులు పూర్తి అనుచితంగా వున్నాయని, అమానవీయమైనవని, చట్ట నిబంధనలకు పూర్తి విరుద్ధంగా వున్నాయని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. పైగా మైనర్ బాలిక అనుభవించిన బాధ, ఇబ్బంది వీటన్నింటినీ పేర్కొంటున్న ఉత్తర్వుల్లోని కొన్ని పేరాగ్రాఫ్‌లను ఎత్తిచూపుతూ అయినా అత్యాచార యత్నం జరగలేదని నిర్ధారించడం చూస్తుంటే సున్నితత్వం పూర్తిగా కొరవడిందని తెలుస్తోందని జస్టిస్ గవాయ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు.

రాష్ట్ర స్వయంప్రతిపత్తి బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ

(3వ పేజీ తరువాయి)

సూచించడం, రాజమన్నార్ కమిటీ సిఫార్సులను, అలాగే ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో కేంద్రం - రాష్ట్ర సంబంధాలపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ల సిఫార్సులను పరిశీలించడం ఈ ఉన్నత స్థాయి కమిటీ ఆదేశిక విధులుగా వున్నాయి.

ప్రతిసారీ గళం వినిపించాం...

దేశం పురోగమించాలంటే ప్రతి రాష్ట్రానికి స్వయం ప్రతిపత్తి వుండాలని స్టాలిన్ పేర్కొన్నారు. మరింత స్వయం ప్రతిపత్తి కావాలని తమిళనాడు నిరంతరంగా డిమాండ్ చేస్తూనే వుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రమూ కూడా రాష్ట్ర ప్రతిపత్తిపై చొరవను తీసుకోని సమయంలోనే, 1969లో కళైంగర్ ఎం.కరుణానిధి జస్టిస్ పి.వి.రాజమన్నార్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని వేశారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలను పరిశీలించాల్సిందిగా ఆ కమిటీని కోరారని చెప్పారు. 1971లో ఆ కమిటీ సవివరమైన నివేదికను ఇచ్చింది. 1974 ఏప్రిల్ 6వ తేదీన, తమిళనాడు అసెంబ్లీ ఆ నివేదికలోని కీలకమైన సిఫార్సులను ఆమోదించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఆ తర్వాత 1983లో కేంద్రం ప్రభుత్వం సర్కారియా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. తర్వాత 2004లో పూంఛీ కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసిందని, కేంద్ర రాష్ట్ర సంబంధాలపై మరింత కూలంకష పరిశీలన జరపాలని కోరిందన్నారు. ఈ కమిషన్లన్నీ బృహత్తర నివేదికలను అందజేసినా, ఇంతవరకు వాటిపై నిర్దిష్టంగా ఎలాంటి కార్యాచరణ లేదని స్టాలిన్ విమర్శించారు. ఆరోగ్యం, లా అండ్ ఫైనాన్స్ వంటి కీలకమైన అంశాలు రాష్ట్ర జాబితాలో వుండగా, వాటిని ఉమ్మడి జాబితాకు తరలించడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

'ఒకే రకమైన విద్యా విధానం' పేరుతో నీట్‌ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై రుద్దిందని అన్నారు. ఈ నీట్ వల్ల కొద్ది మంది విద్యార్థులు మాత్రమే లబ్ది పొందుతున్నారని, పైగా కోచింగ్ సెంటర్లు వృద్ధి చెందుతున్నాయని చెప్పారు. దీనివల్ల గ్రామీణ, నిరుపేద నేపథ్యమున్నవారు దెబ్బతింటున్నారన్నారు. జాతీయ విద్యా విధానం, 2020 కింద త్రి భాషా విధానాన్ని రుద్దేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. దీనివల్ల పరోక్షంగా తమిళనాడు విద్యార్థులపై హిందీ రుద్దబడుతోందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే 'ద్రవిడ మోడల్' ప్రభుత్వమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని తిరస్కరించినట్లు చెప్పారు.

పైగా ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రాతిపదికగా చూస్తే తమిళనాడుకు వచ్చే పన్నుల్లో వాటా గణనీయంగా తక్కువగా వుందన్నారు. జిఎస్‌టిని ప్రవేశపెట్టినపుడు అభ్యంతరాలు వ్యక్తం చేసిన రాష్ట్రాల్లో తమిళనాడు ఒకటని గుర్తు చేశారు. జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు తమిళనాడు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందన్నారు. కానీ ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పేరుతో రాష్ట్రం ఇబ్బందులకు గురవుతోందన్నారు. 2026లో జరగబోయే పునర్విభజన చర్యల వల్ల తమిళనాడు ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుందన్నారు.

ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం

- రుతుపవనాలపై ఐఎండి అంచనా

న్యూఢిల్లీ : దేశంలో ఈ ఏడాది రుతుపవన కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేసింది. అలాగే ఈ కాలంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం లేదని పేర్కొంది. ఈ వివరాలను ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 'ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ నాలుగు నెలల రుతుపవనాల కాలంలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. ఈ నాలుగు నెలల కాలంలో సగటును 87 సె.మీతో 105 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది' అని మోహపాత్ర తెలిపారు. అలాగే, ఎల్ నినో పరిస్థితులు (సాధారణం కంటే తక్కువ వర్షపాతం) ఈసారి అభివృద్ధి చెందే అవకాశం లేదని చెప్పారు.

దేశంలో వ్యవసాయ రంగానికి రుతుపవనాలు చాలా కీలకమైనవి అనే సంగతి తెలిసిందే. దేశంలో దాదాపు 42.3 శాతం జనాభా వ్యవసాయంపై ఆధాపడి జీవిస్తున్నది. దేశ జిడిపిలో 18.2 శాతం వ్యవసాయరంగం నుంచి వస్తుంది. దేశంలో నికరసాగు విస్తీర్ణంలో 52 శాతం వర్షాధార వ్యవస్థపైనే ఆధారపడి ఉంది. అలాగే విద్యుత్ ఉత్పత్తికి, తాగునీటికి కీలకమైన జలాశయాలను నింపడానికి కూడా రుతుపవనాలే ఆధారం. కాబట్టి ఈ వర్షాకాలంలో సాధారణ కంటే ఆధిక వర్షపాతం నమోదు కానుందనే అంచనా దేశానికి ఎంతో ఉపశమనం కలిగించే వార్తగా భావించవచ్చు.



6 గంటల పాటు వాద్రా విచారణ

- నేడు మరోసారి విచారణకు పిలుపు

న్యూఢిల్లీ : మనీలాండరింగ్‌కు సంబంధించిన కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం 6 గంటలకు పైగా విచారించింది. బుధవారం మరోసారి విచారణకు రావాలని కోరింది. 2008లో హర్యానాలో జరిగిన భూ ఒప్పందంపై ఈ మనీలాండరింగ్ కేసును ఇడి విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 8న ఇడి వాద్రాకు సమన్లు జారీ చేసింది. వాద్రా వాటికి స్పందించకపోవడంతో తాజాగా మరోసారి మంగళవారం సమన్లు జారీ చేసింది. దీంతో ఢిల్లీలోని ఇడి కార్యాలయానికి మంగళవారం ఉదయం 11 గంటలకు వాద్రా చేరుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకూ విచారణ సాగింది. విచారణ కోసం ఎపిజె అబ్దుల్ కలాం రోడ్డులోని ఇడి కార్యాలయానికి సుజన్ పార్క్‌లో ఉన్న తన నివాసం నుంచి వాద్రా కాలినడక వెళ్లారు. దాదాపు 2 కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లారు.

రాజకీయ వేధింపుల్లో భాగంగానే కేసు : వాద్రా

ఈ సందర్భంగా వాద్రా విలేకరులతో మాట్లాడారు. ఇది దాదాపు 20 ఏళ్ల నాటి కేసు అని, రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఈ కేసు నమోదయిందని విమర్శించారు. 'నేను ప్రజల ప్రయోజనాల కోసం లేదా మైనార్టీల ప్రయోజనాల కోసం లేదా ప్రభుత్వ లోపాల గురించి మాట్లాడినప్పుడల్లా ఈ కేసు విచారణను ప్రారంభిస్తారు' అని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకూ 15 సార్లు విచారణకు హాజరయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసులో ఏమీలేదనీ, నిజంగా ఏమైనా ఉంటే కనుగొనడానికి 20 ఏళ్లు పట్టదని విమర్శించారు.

ముర్షీదాబాద్ హింసపై న్యాయ విచారణ

- సిపిఎం డిమాండ్
- వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో జరిగిన హింసాకాండపై కలకత్తా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత జ్యుడీషియల్ విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ముర్షీదాబాద్‌లో ముగ్గురు మరణించడానికి దారి తీసిన హింసాకాండను అణిచివేయడంలో పోలీసులు సక్రమంగా వ్యవహరించలేదని సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ విమర్శించారు. ఈ ఘర్షణల వెనక గల వాస్తవాలను బయటపెట్టడానికి స్వతంత్ర దర్యాప్తు జరపడం అవసరమని అన్నారు. అందువల్ల ఈ హింసాత్మక సంఘటనలపై జ్యుడీషియల్ విచారణ జరగాలని కోరుతున్నామని చెప్పారు. ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ హింసాకాండలో బాధితులకు తగిన నష్టపరిహారం కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ మంగళవారం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసినట్లు సలీం చెప్పారు. 'ఇది రెండు మతాల మధ్య అంశం కాదు, ముస్లిం హక్కులకు సంబంధించిన విషయం, పార్లమెంట్ ఆమోదించిన కొత్త చట్టంతో వారి హక్కులు ఉల్లంఘించబడుతున్నాయి.' అని సలీం పేర్కొన్నారు.

ముర్షీదాబాద్ హింసాకాండలో తన కొడుకుతోపాటు మరణించిన హరగోవింద దాస్ సిపిఎం మాజీ సభ్యుడని, వృద్ధాప్యం కారణంగా ఆయన పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారని సలీం చెప్పారు. మతం పేరుతో ప్రజలను చీల్చేందుకు బిజెపి, తృణమూల్ కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ముర్షీదాబాద్‌లో పరిస్థితిని చక్కదిద్దేందుకు సైన్యాన్ని రప్పించాలని వామపక్ష సంఘటన డిమాండ్ చేసిందన్నారు. జిల్లాలోని కల్లోలిత ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు కలకత్తా హైకోర్టు ఆదేశాలపై కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సిఎపిఎఫ్) ముర్షీదాబాద్‌లో మోహరించాయి.

బెంగాల్‌లో హింసాకాండపై కోర్టు పర్యవేక్షణలో విచారణ

సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న హింసాకాండపై కోర్టు పర్యవేక్షలో విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఒక పిటిషన్‌ను న్యాయవాది శశాంక్ శేఖర్ దాఖలు చేశారు. హింసాకాండపై దర్యాప్తునకు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. రెండో పిటిషన్‌ను న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేశారు. హింసాకాండపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ జడ్జి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పిటిషన్లలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, హింసాకాండపై సుప్రీంకోర్టులో నివేదిక దాఖలు చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఈ నెల 11, 12 తేదీల్లో ముర్షీదాబాద్ జిల్లాలో జరిగిన హింసాకాండలో ముగ్గురు మరణించారు. వందలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ నెల 14న దక్షిణ 24 పరగణాల జిల్లాలోని భంగర్ ప్రాంతంలోనూ అల్లర్లు జరిగాయి.

హార్వర్డ్ యూనివర్శిటీకి నిధుల నిలిపివేత

- ట్రంప్ ప్రభుత్వ డిమాండ్లను తోసిపుచ్చడమే కారణం



బోస్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్లను ధిక్కరించినందుకు హార్వర్డ్ యూనివర్శిటీకి దాదాపు 230 కోట్ల డాలర్ల ఫెడరల్ నిధులను నిలిపివేసినట్లు అమెరికా విద్యా శాఖ ప్రకటించింది. భిన్నత్వం, సమానత్వం, అందరినీ కలుపుకుని పోవడం వంటి కార్యక్రమాలను ఆపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. అయితే ఆ డిమాండ్లను అంగీకరించని యూనివర్శిటీ యాజమాన్యం వీటిపై పోరాడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. యూదు వ్యతిరేక వాదంతో ట్రంప్ ప్రభుత్వం చేసే డిమాండ్లను అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. దీనివల్ల దాదాపు 900కోట్ల డాలర్ల మేరకు వర్శిటీ నిధులు ముప్పులో పడ్డాయి. యూనివర్శిటీలో యూదు వ్యతిరేక నిరసనలను కట్టడి చేయాలని, అలాగే మెరిట్ ప్రాతిపదికన ఇచ్చే ప్రవేశాలను ఆపివేయాలని, నియామక విధానాలను కూడా సవరించుకోవాలని ఇలా పలు డిమాండ్లు చేసింది.

భిన్నత్వం లేదా వైవిధ్యతపై తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరింది. పాలస్తీనా అనుకూల ఆందోళనకారులను ధరిస్తున్న ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని, నిరసనల సమయంలో యూనివర్శిటీ భవనాలను ఆక్రమించిన విద్యార్థులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. అయితే వైట్‌హౌస్ చేస్తున్న డిమాండ్లు యూనివర్శిటీకి హక్కులకు సంబంధించిన మొదటి సవరణను ఉల్లంఘిస్తున్నాయని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక లేఖ విడుదల చేశారు. టైటిల్ 4 కింద ప్రభుత్వానికి గల చట్టబద్ధమైన పరిమితులను అతిక్రమిస్తున్నాయని పేర్కొన్నారు. మతం, రంగు, లేదా జాతిని బట్టి విద్యార్థుల పట్ల వివక్ష ప్రదర్శించరాదని టైటిల్ 4 పేర్కొంటోంది.

ఆక్వాకు రిలీఫ్ ప్యాకేజీ ప్రకటించాలి

(3వ పేజీ తరువాయి)

రాయబారానికో, కాళ్ల బేరానికో వెళ్తే సమస్య పరిష్కారం కాదని తెలిపారు. ఇతర దేశాలను కలుపుకొని ట్రంప్ చర్యలను వ్యతిరేకించాలన్నారు. ఏడు శాతం ఉన్న సుంకాన్ని 26 శాతానికి పెంచడం వల్ల రొయ్యల రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని, నూటికి 60 శాతం మంది ఉన్న పేద రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. పది శాతం మంది ఉన్న బడా రైతులు ఆక్వా రంగంలో రాజ్యమేలుతున్నారని, సిండికేట్‌గా ఏర్పడి ఫీడ్, సీడు, ఎగుమతులు అన్ని వారి ఆధీనంలోనే నిర్వహిస్తున్నారని, అనేక దేశాలకు రొయ్యలు ఎగుమతి చేస్తూ వందల కోట్లు సంపాదిస్తున్నారని,వాళ్లే నేడు రాజకీయాలను శాసిస్తున్నారని వివరించారు.

ఆక్వా రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆక్వా రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆక్వా రంగంపై భారాలు తగ్గించాల్సి ఉండగా, మరిన్ని భారాన్ని మోపడం అన్యాయమన్నారు. యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తామని చెప్పి అమలు చేయకపోగా రూ.3.80కు ఇస్తున్నారని, దీనికి అదనంగా వివిధ రకాల ఛార్జీలు కలిపి రెట్టింపు ధరకు విద్యుత్‌ను అందించడం దారుణమని తెలిపారు. ఫీడ్, సీడ్, విద్యుత్ ధరల నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందన్నారు. అయినా, వీటి ధరలు ఎందుకు తగ్గించదని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చెబుతున్నారని, ఆక్వా రైతులు పది రోజుల నుంచి కష్టనష్టాలు మధ్య కొట్టుమిట్టాడుతుంటే మీ డూయింగ్‌లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. సంపన్నులు పేదలను ఆదుకుంటారని పి-4 పేరిట హడావుడి చేస్తున్నారని, మరి సంపన్నులైన వ్యాపారులు పేద రైతుల నుండి కనీసం ప్రభుత్వం నిర్ణయించిన ధరకైనా ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. రైతుల సమస్యలను రాజకీయం చేయబోమని, అయితే, ఆక్వా రైతులకు అండగా ఉండి వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. అన్ని సంఘాలనూ కలుపుకొని పార్టీలకతీతంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అవసరమైతే ఉమ్మడి కార్యాచరణ రూపొందించి సిపిఎం ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ. ఏటా రూ.60 వేల కోట్లు ఆక్వాపై వ్యాపారం జరుగుతున్నా ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నాయన్నారు. ఒకప్పుడు ధాన్యాగారంగా పేరొందిన పశ్చిమగోదావరి జిల్లా ఇప్పుడు ఆక్వా కేంద్రంగా ఉందని, దీనిని ప్రభుత్వం గుర్తించడం లేదని, తగిన సహకారం అందించడం లేదని తెలిపారు. రైతు సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ అమెరికాతోపాటు ప్రపంచ దేశాల్లో ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తుంటే టిడిపి కూటమి ప్రభుత్వం మాత్రం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ఆక్వా రైతులను ఆదుకోవాలని, పెంచిన సుంకాలు తగ్గించాలని కోరుతూ మావుళ్లమ్మ గుడికి వెళ్లే రహదారిలో రైతులు, సిపిఎం నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. సదస్సులో ఆక్వా రైతు నాయకులు బొల్లెంపల్లి శ్రీనివాసరావు, నక్క శ్రీనివాస్. ఆక్వా ఎక్స్‌పోర్టర్స్ నాయకులు షేక్ అలీ హుస్సేన్, రైతు కార్యాచరణ నాయకులు కృష్ణారావు, బర్రె ముసలయ్య, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

ఐదు డిమాండ్లతో తీర్మానం ఆమోదం

-16 మంది సభ్యులతో ఆక్వా పరిరక్షణ కమిటీ ఎన్నిక

ఆక్వా రైతుల సదస్సు ఐదు డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ఆమోదించింది. ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, ట్రంప్ సుంకాలు విరమించేందుకు చర్యలు చేపట్టాలని, వంద కౌంట్‌కు రూ.270 గిట్టుబాటు ధర కల్పించాలని, ఫీడ్ ధర టన్నుకు రూ.30 వేలు తగ్గించాలని, ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సదస్సులో తీర్మానించారు. 16 మంది సభ్యులతో ఆక్వా పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు.

బోయింగ్ విమానాల డెలివరీ తీసుకోవద్దు

- చైనా ఆదేశాలతో అమెరికా విమానయాన సంస్థ ఉక్కిరిబిక్కిరి

బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చైనా తనదైన శైలిలో ఝలక్ ఇస్తోంది. టారిఫ్‌ల పెంపుతో ఇప్పటికే ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదరగా.. తాజాగా యుఎస్‌కు చెందిన అతిపెద్ద విమానాల తయారీ సంస్థ బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలను స్వీకరించవద్దని ఆదేశించింది. అదే విధంగా విమాన యాన రంగంలో ఉపయోగించే ఎలాంటి విడి భాగాలను అమెరికా నుంచి కొనుగోలు చేయవద్దని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించనున్నట్లు విమాన సంస్థలకు హామీ ఇచ్చింది. ట్రంప్ ఇటీవల చైనాపై 145 శాతం సుంకాలు వేయగా.. అదే ప్రతీకారంతో చైనా కూడా 125 శాతం సుంకాలు వేసి అమెరికాకు పెను సవాల్‌ను విసిరింది. గత వారం చైనా మినహా అన్ని దేశాలపై పెంచిన సుంకాల అమలును ట్రంప్ తాత్కాలికంగా నిలిపేశారు. ఈ అంశంలోనూ చైనా ఆగ్రహంగా ఉంది. తాజాగా అమెరికా నుంచి చైనా తీసుకునే బోయింగ్ విమానాల డెలివరీలను నిలిపివేయాలని ఆ దేశ విమానయాన తయారీ సంస్థలను ఆదేశించింది. చైనా- అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి దారుణంగా మారిందని రిపోర్టులు వస్తోన్నాయి. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా నష్టాల్లో కొనసాగుతోంది. బోయింగ్‌కు చైనా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. వచ్చే 20 ఏళ్లలో ఈ రంగంలో చైనా వాటా 20 శాతంగా ఉండొచ్చని అంచనా. 2018లో బోయింగ్ మొత్తం ఆర్డర్లలో చైనా 25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. చైనా తాజా నిర్ణయంతో బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇటీవల అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను చైనా నిలిపివేయడంతో అమెరికా నానా అవస్థలు పడుతోంది.

మీకోసం

సూదిలో దారం సులభంగా ఎక్కాలంటే దారాన్ని గమ్‌టేపులో చుట్టి చిన్న ముక్కలా మొనతేలేలా కత్తిరించుకోవాలి. ఇప్పుడు ఈ టేప్ ముక్కను సూది రంధ్రం గుండా పోనిస్తే దాంతో పాటే దారం కూడా వచ్చేస్తుంది.

జీవన సౌరభం

అజ్ఞానం కన్నా నిర్లక్ష్యమే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది.

పశ్చాత్తాపం



పచ్చాపచ్చని చెట్టు మీద
పిచ్చుకల గుంపు వాలింది
ఆకలితో అవి అలమటిస్తూ
అటు ఇటు ఆబగ చూసాయి

పక్కనేగల వరిచేనును చూసి
పిచ్చుకలెంతో మురిసాయి
నిగనిగలాడే వరి కంకులు
చూసి
అవి ఎంతో ముచ్చటపడ్డాయి

చూసిందే తడవుగా పిచ్చుకలు
వరి పైరుపై గుంపుగ వాలాయి
కంకులు కరకర కొరికితింటు
అవి పైరును ధ్వంసం చేశాయి

ధ్వంసమైన వరి పైరును చూసి
రైతు లబోదిబోమని అరిచాడు
పిచ్చుక గుంపును తరిమేసాక
కసితో అతడొక పథకం
పన్నాడు

పిచ్చుకల పని పట్టాలనుకుని
వెంటనే ఒక వల తెచ్చాడు
వరి చేను పైన వల పరిచాడు
చెట్టెనుక నక్కి కూర్చున్నాడు

ఎప్పటిలాగే పిచ్చుక లన్నీ
గుంపుగా అక్కడికొచ్చాయి

వలను చూడక సంతోషంతో
ఒక ఉదుటున చేనుపై
వాలాయి

వాలిందే తడవుగ పిచ్చుకలు
కొన్ని వలలో చిక్కుకుపోయాయి
భయంతో కొన్ని పిచ్చుకలేమో
పలాయనం చిత్తగించాయి

వలలో చిక్కిన పిచ్చుకల గని
రైతు పరుగున వచ్చాడు
పిచ్చుకలొక్కొక్కటిగా తీసి
ఒక పంజరంలో బంధించాడు

పంజరంలోని పిచ్చుకలన్నీ
ఆందోళన చెందుతు అరిచాయి
ఏం చేయాలో అర్థం కాక
బావురుమంటూ ఏడ్చాయి

రైతు చేతిలో చావు తప్పదని
ఎంతగానో చింతించాయి
తమ తప్పును నేరుగ ఒప్పుకొని
రైతును క్షమించమన్నాయి

ఎవరి బాధైన ఒకటేనంటు
రైతు హెచ్చరిక చేసాడు
చేను పాడైన విషయం తెలిపి
బాధతో కన్నీరు కార్చాడు

రైతు బాధ గుర్తించిన పిచ్చుకలు
తమ పొరపాటును
గ్రహించాయి
మాట్లాడక మౌనం దాల్చాయి
కడు దీనంగ తలలు దించాయి

పశ్చాత్తాపమే ప్రాయశ్చిత్తమని
రైతన్న మనసులో తలచాడు
పిచ్చుకలన్నిటిని ఒక్కొక్కటిగా
పంజరం నుండి వదిలాడు

అపాయం తప్పిన పిచ్చుకలు
ఎంతో సంతసమొందాయి
రైతుకు కృతజ్ఞతలు చెప్పి అవి
తుర్రుమంటు ఎగిరిపోయాయి

తప్పులు జరగడం సహజం
పొరపాటు గ్రహించుట
ముఖ్యం
పశ్చాత్తాపం ప్రకటించడమే
సమస్యకు చక్కని పరిష్కారం!

- నాగరాజు కామర్సు,
దుబ్బాక,సిద్ధిపేట,
92480 93580.

నేను గీసిన బొమ్మ

అవిష కొసరాజు,
1వ తరగతి,
రుస్తోమ్జి ఇంటర్నేషనల్ స్కూలు,
థానె,
మహారాష్ట్ర.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'కళారత్న' కావూరి

భిన్న అభిరుచుల జనశ్రేణుల్ని ఓ చోటకు చేర్చి అందర్నీ ఆనంద డోలికల్లో ముంచగల సామర్థ్యం నాటకానికే ఉంది. నాటక కళ సహకార సమన్విత దృశ్య సమాహారం. ఒక సమస్యను కవిత్వం ముందుగా ఆవిష్కరించినా పరిష్కారాన్ని సూచించడంలో 'నాటకం' ముందుంటుంది అంటారు. తెలుగు పల్లెలోని ఓ పశువుల కాపరితో పద్యం పాడించేట్లు చేయగలిగింది పౌరాణిక నాటకమైతే.. తాను, తన పూర్వీకులు పశువులు కాస్తూనే ఎందుకు బతకాల్సొచ్చిందోనని ఆలోచింపజేసేది ఆధునిక (సాంఘిక) నాటకం. ఆధునిక తెలుగు నాటకరంగ ఆద్యుల్లో.. సాంస్కృతిక పునరుజ్జీవన రథసారథులు గురజాడ, కందుకూరి, పానుగంటి, చిలకమర్తి, కాళ్లకూరి సహా ఎందరెందరో సంస్కరణవాదుల్లో ప్రముఖంగా ఎన్నదగిన కందుకూరి వీరేశలింగం జయంతి ఏప్రిల్ 16న తెలుగు రంగస్థల దినోత్సవంగా అధికారికంగా పరిగణిస్తున్నారు. తెలుగు నాటకరంగంలో ఎందరో నట దర్శక రత్నాలు విశిష్ట నాటకకర్తలు ఉన్నారు. మరింతగా కొనసాగుతున్న.. కొనసాగాల్సిన ఈ పరంపరలో.. ఇటీవలి కాలపు ముఖ్యుల్లో కావూరి సత్యనారాయణ ఒకరు.

సాధారణంగా.. ఉత్తమ నటులైతే రచయితలుగానూ దర్శకులుగానూ ఆల్రౌండర్లుగానూ మరింతగా రాణిస్తారని నాటకరంగ సీనియర్లంటారు. కావూరి వందలాది ప్రదర్శనలిచ్చిన ఓ ఉత్తమ శ్రేణి నటులు. అనేక నాటికలకు పరిణతి స్థాయిలో దర్శకత్వం నెరిపిన కళాకారులు. కనీసం పాతిక నాటికలు, ఓ ఐదు నాటకాల రచయిత. నాటక రంగానికి సంబంధించి ఈ ప్రధాన మూడు విభాగాల్లోనూ అనేక బహుమతులు సాధించిన ఉన్నత స్థాయి ప్రయోక్త. ఉత్తమ నటుడిగా, దర్శకుడిగా వ్యక్తిగత బహుమతులతో పాటు తన సారథ్యంలో ఉత్తమ ప్రదర్శన బహుమతులు ఎన్నో అందుకున్నారు. ఏడు పదులు దాటిన వయసులోనూ ఓ విజయవంత సమాజ నిర్వాహకులు. నాటకారంగానికి దాదాపు ఐదు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్నందుకు గానూ మొన్న ఉగాది పండుగ నాడు రాష్ట్ర ప్రభుత్వం కావూరిని 'కళారత్న' హంస అవార్డు (రూ. 50 వేల నగదు, దుశ్శాలువా, జ్ఞాపిక)తో సత్కరించింది. వాస్తవానికి ఈ రంగంలో ఆయన పొందిన సత్కారాలూ సన్మానాలూ అవార్డులూ రివార్డుల సంఖ్య తక్కువేమీ కాదు. రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి అవార్డును ఇదివరకే అందించి సన్మానించింది. కెఎల్ యూనివర్సిటీ 'సీఎస్సార్ అవార్డు'తో, యువ కళా వాహిని (హైదరాబాద్) 'అక్కినేని గోల్డ్ మెడల్'తో, 'గురజాడ అవార్డు'తో సత్కరించాయి.

జనంలోంచే..

నా రచనలకు సబ్జెక్టులన్నీ జనంలోంచే ఏరుకుంటాను. సామాజిక అంశాలను అధ్యయనం చేసి రచనకు పూనుకుంటా. నాటకం సామాజిక చైతన్యానికి దోహదపడాలని నా భావన.

- కావూరి సత్యనారాయణ, నాటక రచయిత.

డిగ్రీ చదివే రోజుల్లో 'కుబుసం వీడింది' నాటిక తొలిసారిగా ప్రదర్శించి మంచి గుర్తింపు రావడంతో ఈ రంగంపై ప్రత్యేక ఆసక్తి పెంచుకున్నారు. బలమైన కాంక్షతో, తగిన కృషితో క్రమక్రమంగా ఉన్నత స్థాయికి ఎదిగారు. 1952లో జన్మించిన కావూరి బి.కామ్ డిగ్రీ అనంతరం సంగం డెయిరీలో ఉద్యోగిగా చేరారు. అక్కడే కొంతమంది మిత్రులను కూడగట్టి 'సంగం డెయిరీ క్రియేషన్స్' పేరుతో నాటకాలు ఆడారు. పోటీలకు వెళ్లారు. ఇతర సమాజాల్లోనూ కావూరి పాల్గొనేవారు.

సమాజంలోని వివిధ రుగ్మతల్ని గర్హిస్తూ, అవకతవకల్ని నిరసిస్తూ, సామాజిక అభ్యుదయం కోసమే ప్రజా చైతన్యానికే నాటకాలు ఆడుతుంటానంటారు కావూరి.

ఈ కృషిలో భాగంగా– ఎం.సెట్ ప్రశ్నపత్రాల లీకేజ్ నేపథ్యంతో తన 'శ్వేతపత్రం' నాటిక సంచలనం సృష్టించింది. విజయవాడలో ఓ విద్యార్థినిని ప్రేమ పేరుతో నరికి చంపిన దారుణ (ఈవ్ టీజింగ్) ఉదంతంపై రాసిన 'రివర్స్ మార్చ్' విశేషంగా ఆకట్టుకుంది. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుడికి నీరాజనాలర్పిస్తూ రాసిన 'రావణ కాష్టం' నాటిక బంగారు నంది అవార్డు సాధించింది. ఇప్పుడు ఆయన 'చిగురు మేఘం' నాటిక పరిషత్తుల్లో విజయ ఢంకా మోగిస్తోంది. జబ్బునపడ్డ గ్రామీణ భారతానికి వైద్య రంగం తరలాల్సిన అవశ్యకతను విశదీకరిస్తుంది ఈ నాటిక. దుర్వ్యసనాలకు బానిసై, సమాజానికి చేటుగా మారిన కొడుకును పోలీసులకు పట్టించిన తండ్రి కథ ఇతివృత్తంగా 'ముఖచిత్రం' (నాటిక), వ్యక్తిగత స్వార్థ, అవసరాలకు ఎవరినైనా వాడుకోవాలనుకునే యువతి భంగపాటు ఇతివృత్తంగా 'జారుడుమెట్లు' (నాటిక), నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని బినామీ పేర్లతో కొల్లగొట్టిన రూ.కోట్లను– అధికారం కోల్పోయాక సీబీఐ పట్టుకోవడం ఇతి వృత్తంగా 'పతాక శీర్షిక' (నాటకం), భార్యాభర్తల అనుబంధానికి.. వృద్ధాప్యంలో ఒకరు పోతే రెండో వారి అవస్థలకు అక్షర రూపమిచ్చిన 'ఐదు పదులు' (నాటిక), వ్యసనపరుడైన భర్తతో నిత్యం నరకం అనుభవిస్తున్న చెల్లి దంపతుల్ని ఇంట్లో పెట్టుకుని.. అంతిమంగా ఆ కుటుంబాన్ని కాపాడిన అన్న కథ ఇతివృత్తంగా 'అమత హస్తం' (నాటిక), ఉద్యోగస్తులైన తల్లిదండ్రులు పట్టించుకోని నేపథ్యంలో మనవడిని బాగుచేసే ఇతివృత్తంతో సాగే 'మరో సిద్ధార్థుడు' (నాటిక) కావూరి రచనల్లో కొన్ని. ఆయన రాసిన నాటికలు, నాటకాలను ఇతర సమాజాలు ప్రదర్శించి బహుమతుల్ని కొల్లగొట్టిన ఉదాహరణలూ ఎన్నో.

యాసిడ్ దాడిలో గాయపడి, కోలుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి దోషుల్ని శిక్షింపజేసిన సాహస

యువతి కథ ఇతివృత్తంగా సాగిన 'దగ్ధ దృశ్యం' (నాటకం) గంగోత్రి సాయి బృందం ఐదు నందుల్ని సాధించింది. కావూరి చేయి తిరిగిన రచయితే కాదు.. తలపండిన.. పండిత, పామరుల్ని మెప్పించిన నటుడు.. ముఖ్యంగా సామాజిక హితాన్నీ జన జాగృతినీ బలంగా కాంక్షించిన కమిటెడ్ కళాకారుడు. అందుకే ఆయన ప్రదర్శనలు అంత విజయవంతమవుతున్నాయి.

- జి.వి.రంగారెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, 99126 15747.



ఆ నిర్మాతలకు ఇళయరాజా నోటీసు

'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్ర నిర్మాతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. గతంలో తాను స్వరాలు సమకూర్చిన మూడు గీతాలను ఈ సినిమాలో తన అనుమతి లేకుండా రీ క్రియేట్ చేశారని నోటీసులో పేర్కొన్నారు. అందుకుగానూ రూ.5 కోట్ల పరిహారం డిమాండ్ చేశారు. వెంటనే ఆ సాంగ్స్‌ను తొలగించి, మేకర్స్ క్షమాపణ చెప్పాలని కోరారు. అజిత్ హీరోగా దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన చిత్రమిది. ఈ యాక్షన్ కామెడీ సినిమా ఈ నెల 10న విడుదలైంది.

ప్రత్యేక పాత్రలో ...

'దండోరా' చిత్రంలో బిందుమాధవి ఓ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ పాత్ర చిత్రానికే హైలైట్‌గా నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. పలు చిత్రాలలో నాయికగా నటించిన బిందు మాధవి ఈ చిత్రంలో వేశ్య పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో పురాతన ఆచారాలు, సంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నట్టు రవీంద్ర బెనర్జీ చెప్పారు.

పవన్‌తో అల్లు అర్జున్ భేటీ

ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను కథానాయకుడు అల్లు అర్జున్ కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని పవన్ ఇంటికి వెళ్లిన బన్ని ఆయన కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కుమారుడు గాయపడ్డారు. పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులతో సుమారు 30 నిముషాలపాటు అల్లు అర్జున్ దంపతులు మాట్లాడారు.

తమిళంపై ప్రేమతో...

ప్రయోగాలకు ప్రసిద్ధి గాంచిన సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్. 1992లో 'రోజా' చిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయమై తొలి చిత్రంతోనే విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత తమిళం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా పేరు గడించారు. 'స్లమ్ డాగ్ మిలీనియం' చిత్రానికిగాను ఆస్కార్ అవార్డును గెల్చుకున్న ఆయనకు తమిళభాషపై అమితమైన ప్రేమ. గతంలోనే 'సెంమ్మొళియన్ తమిళ్ మొళి' పేరుతో ఆల్బమ్‌ను రూపొందించి ఖ్యాతి గడించారు. తమిళ భాష కోసం ఒక స్మారక చిహ్నాన్ని రూపొందించటం ద్వారా మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. దీనికి ఎఆర్ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కృషి చేస్తోంది. డిజిటల్ రూపంలో ఈ తమిళ్ భాషా స్మారక చిహ్నాన్ని త్వరలో నిర్మించనున్నట్లు ఎఆర్ రెహ్మాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

వెకేషన్ పూర్తయ్యింది...

మహేష్‌బాబు– రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబి 29' భారీ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి రెండు షెడ్యూళ్లు కూడా పూర్తయ్యాయి. షూటింగ్ పనులకు కాస్త గ్యాప్ రావటంతో ఎప్పటి మాదిరిగానే తన ఫ్యామిలీతో ఇటలీ టూర్‌కు మహేష్ వెళ్లారు. పూర్తికాగానే ఇండియాకు తిరిగి వచ్చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మహేష్‌బాబు దిగగానే ఫ్యాన్స్ ఫొటోల కోసం ఎగబడ్డారు. ఇటలీలోని టస్కనీ ప్రాంతంలోని హిస్టారికల్ ప్రదేశాలను మహేష్‌బాబు, ఆయన సతీమణి నమ్రత, కుమార్తె సితారతో ఉన్న ఫొటోలను ఆయన ఇన్‌స్టాలో పంచుకున్నారు. దర్శకుడు రాజమౌళి కూడా కొద్దిరోజుల క్రితమే జపాన్ వెళ్లారు. 'ఆర్ఆర్ఆర్ : బి హైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ ప్రచారం కోసం తన కుటుంబంతోపాటు వెళ్లారు. మరో రెండురోజుల్లో తిరిగి రాబోతున్నారు. తరువాత షూటింగ్ తిరిగి ప్రారంభమవుతుంది.

కథ నచ్చింది.. అందుకే ఒప్పుకున్నాను

పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'పూరిసేతుపతి' అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతోంది. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభం కానుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై విజయ్ స్పందించారు. 'ఫ్లాప్‌లతో సతమవుతున్న పూరితో సినిమా ఎలా ఓకే చేశారు?' అనే ప్రశ్నకు సేతుపతి ఇలా సమాధానమిచ్చారు. 'పూరి జగన్నాథ్‌తో నేను చేయబోతున్న సినిమా షూటింగ్ త్వరలో మొదలవుతుంది. దర్శకులను వారి గత సినిమాల ఫలితాలతో నేను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితేనే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది, అందుకే ఒప్పుకున్నాను. ఇలాంటి కథను ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్తదనానికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన కథలను పునరావృతం కాకుండా జాగ్రత్తపడతాను' అని చెప్పారు.

చరిత్ర సృష్టించిన పంజాబ్

- **112 పరుగుల ఛేదనలో 95 పరుగులకే ప్రత్యర్థి జట్టు కట్టడి**
- **16పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై గెలుపు**

ఛండీగఢ్: సీజన్-2025 ఐపిఎల్‌లో పంజాబ్ కింగ్ సంచలనం నమోదు చేసింది. 112పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకుంటూ ప్రత్యర్థి కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టును 95పరుగులకే ఆలౌట్ చేసింది. ఐపిఎల్ చరిత్రలో తక్కువ స్కోర్‌ను కాపాడుకుంటూ ప్రత్యర్థి జట్టుపై గెలుపొందడం ఇదే తొలిసారి. ఇక ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప స్కోర్ కాగా.. ఛేదనలోనూ ప్రత్యర్థి జట్టును వంద పరుగుల్లోపు కట్టడి చేయడంతో కూడా ఇదే తొలిసారి. మహారాజా ఇంటర్నేషనల్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు 16పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ జట్టు 111పరుగులకే కుప్పకూలింది. అనంతరం పంజాబ్ కింగ్స్‌ను 95పరుగులకే పరిమితం చేసి సంచలనం నమోదు చేసింది. చాహల్(4/28), జాన్సెన్(3/17) పంజాబ్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. అంతకుముందు కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్ల విజృంభణతో పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లలో 111పరుగులకే ఆలౌటయ్యింది. పేసర్ హర్షిత్ రానా(3/25) నిప్పులు చెరగగా.. స్పిన్ ద్వయం వరుణ్ చక్రవర్తి(2/21), సునీల్ నరైన్(2/14)లు తిప్పేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ చాహల్‌కు దక్కింది.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
గుజరాత్	6	4	2	8	+1.08
ఢిల్లీ	5	4	1	8	+0.89
బెంగళూరు	6	4	2	8	+0.67
పంజాబ్	6	4	2	8	+0.17
లక్నో	7	4	3	8	+0.08
కోల్‌కతా	7	3	4	6	+0.54
ముంబయి	6	2	4	4	+0.10
రాజస్తాన్	6	2	4	4	-0.83
సన్‌రైజర్స్	6	2	4	4	-1.24
చెన్నై	7	2	5	4	-1.27

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్ రన్‌రేట్

స్కోర్‌బోర్డు...

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)రమన్‌దీప్ సింగ్ (బి)హర్షిత్ రాణా 22, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి)రమణ్‌దీప్ సింగ్ (బి)హర్షిత్ రాణా 30, శ్రేయస్ అయ్యర్ (సి)రమణ్‌దీప్ సింగ్ (బి)హర్షిత్ రాణా 0, జోస్ ఇంగ్లిస్ (బి)వరుణ్ చక్రవర్తి 2, నేహల్ వధేరా (సి)వెంకటేశ్ అయ్యర్ (బి)నోర్జే 10, మ్యాక్స్‌వెల్ (బి)వరుణ్ చక్రవర్తి 7, సూర్యాంశ్ షిండే (సి)డికాక్ (బి)నరైన్ 4, శశాంక్ సింగ్ (ఎల్‌బి)వైభవ్ అరోరా 18, జాన్సెన్ (బి)నరైన్ 1, బార్ట్‌లెట్ (రనౌట్)వెంకటేశ్ అయ్యర్/వైభవ్ అరోరా 11, ఆర్ష్‌దీప్ సింగ్ (నాటౌట్) 1, అదనం 5. (15.3ఓవర్లలో ఆలౌట్) 111పరుగులు. **వికెట్ల పతనం:** 1/39, 2/39, 3/42, 4/54, 5/74, 6/76, 7/80, 8/86, 9/109, 10/111 **బౌలింగ్:** వైభవ్ అరోరా 2.3-0-26-1, నోర్జే 3-0-23-1, హర్షిత్ రాణా 3-0-25-3, వరుణ్ చక్రవర్తి 4-0-21-2, నరైన్ 3-0-14-2.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: డికాక్ (సి)సూర్యాంశ్ (బి)బార్ట్‌లెట్ 2, నరైన్ (బి)జాన్సెన్ 5, రహానే (ఎల్‌బి)చాహల్ 17, రఘువంశీ (సి)బార్ట్‌లెట్ (బి)చాహల్ 37, వెంకటేశ్ అయ్యర్ (ఎల్‌బి)మ్యాక్స్‌వెల్ 7, రింకు సింగ్ (స్టంప్)ఇంగ్లిస్ 9బి)చాహల్ 2, రస్సెల్ (బి)జాన్సెన్ 17, రమన్‌దీప్ సింగ్ (సి)శ్రేయస్ (బి)చాహల్ 0, హర్షిత్ రాణా (బి)జాన్సెన్ 3, వైభవ్ అరోరా (సి)ఇంగ్లిస్ (బి)ఆర్ష్‌దీప్ 0, నోర్జే (నాటౌట్) 0, అదనం 5. (15.1ఓవర్లలో ఆలౌట్) 95పరుగులు. **వికెట్ల పతనం:** 1/7, 2/7, 3/62, 4/72, 5/74, 6/76, 7/76, 8/79, 9/95, 10/95 **బౌలింగ్:** జాన్సెన్ 3.1-0-17-3, బార్ట్‌లెట్ 3-0-30-1, ఆర్ష్‌దీప్ 3-1-11-1, చాహల్ 4-0-28-4, మ్యాక్స్‌వెల్ 2-0-5-1.

ఐపిఎల్‌లో నేడు

ఢిల్లీ క్యాపిటల్స్ × రాజస్తాన్ రాయల్స్
వేదిక: ఢిల్లీ; రాత్రి 7.30గం॥లకు

మంగినపూడి బీచ్‌లో జాతీయస్థాయి కబడ్డీ, జల క్రీడా పోటీలు

- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-విజయవాడ స్పోర్ట్స్

మే 15నుంచి 18 వరకు కృష్ణాజిల్లా మంగినపూడి బీచ్‌లో జాతీయస్థాయి కబడ్డీ, జల క్రీడలను నిర్వహించనున్నట్లు ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. విజయవాడ శాప్ కార్యాలయంలో మంగళవారం వివిధ జిల్లాల డీఎస్డీఓలు, కబడ్డీ, కనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఈ పోటీలను విజయంతంగా నిర్వహించాలన్నారు. క్రీడా అసోసియేషన్లతో పాటు డీఎస్డీఓలందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. కబడ్డీ సంబంధించి 29 పురుషుల, మరో 29 మహిళా జట్లు పాల్గొంటాయన్నారు. అలాగే బోట్ రేసింగ్, ట్రెడిషనల్ బోట్, సీ కాయిటింగ్ పోటీలు జరుగుతాయన్నారు. సిఎం, డిప్యూటీ సీఎంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పెద్ద ఎత్తున విచ్చేసే వీక్షకుల్లో క్రీడాస్ఫూర్తిని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఈడీ సాయిబాబా, శాప్ ఏడ ఆర్.వెంకటరమణ నాయక్, పలువురు డీఎస్డీఓలు, కోచ్‌లు పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతాయన్నారు.

సుదీర్మన్ కప్ బరిలో సాత్విక్-చిరాగ్

న్యూఢిల్లీ: ఈనెల 27నుంచి చైనా వేదికగా జరిగే సుదీర్మన్ కప్ బరిలో భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి బరిలో దిగనున్నారు. మొత్తం 16జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌కు 14మంది షట్లర్లతో కూడిన భారత జట్టు బరిలోకి దిగుతోంది. భారత పురుషుల డబుల్స్ జోడీకి 11వ సీడ్ దక్కింది. గత వారం జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ గాయం కారణంగా బరిలోకి దిగలేదు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్ బరిలో దిగుతున్న నేపథ్యంలో ఈ టోర్నీలో ఈ జోడీ బరిలోకి దిగడం లేదు. ఏప్రిల్ 27నుంచి మే 4వరకు చైనాలోని షియామెన్ వేదికగా సుదీర్మన్ కప్ టోర్నమెంట్ జరగనుంది. లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, పివి సింధు, అనుపమ ఉపాధ్యాయ, హరిహరన్-రూబన్ కుమార్, సృతి మిశ్రా-ప్రియా, తానీసా క్రాస్టో-ధృవ్ కపిల, ఆధ్యావరియత్-సతీశ్ కుమార్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68